కవిరాజ్ ఎన్ ఎన్ సేన్ వారి
"సిద్ధ మకరధ్వజ"
ఎల్లప్పుడూ వాడండి
అతిశీఘ్రమైన ఆయుర్వేదమందు సర్వరోగములను నివారించుటకు, స్వస్థత చేకూర్చుటకు దక్కని బాణిలో పరుగుల బలహీనత, నిస్సత్తువ, బుద్ధి మాంద్యం, వగైరా రోగములకు బాగాపనిచేస్తున్నది
కవిరాజ్
ఎన్ ఎన్ సేన్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
18/1,19, లోయర్ చిత్పూర్ రోడ్, కలకత్తా-1

ఆంధ్రపత్రిక

RESEARCH CHEMICAL LABORATORIES · MADRAS-4 · TANGALORE-3
ఐరిస్ సిరాలు ఫౌన్ టెన్ కలములకు చాల మంచివి
రిసర్చ్ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు 4 బెంగుళూరు-3

The Andhra Patrika - Madras సంపుటం 45. సంచిక 2 FOUNDER DESODHARAKA K NAGESWARA RAO బుధవారం 2-4-1958 Reg. No. M. 1118 4 పుటలు 7 నయాపైసలు

కృష్ణాజిల్లాలో బస్సు రవాణాపై ప్రభుత్వ అధ్యయనానికి ప్రారంభం

తమకు తామై అణ్వస్త్ర పరీక్షలు నిలపాలని రష్యా నిర్ణయం

సుప్రీం సోవియట్ సమావేశంలో విదేశాంగమంత్రి గ్రోమికో ప్రకటన

మాస్కో, మార్చి 31 ఇతర దేశాలతో నిమిత్తం లేకుండా అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేయడానికి రష్యా నిర్ణయించినదని సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ ఆండ్రీ గ్రోమికో నేడు ప్రకటించారు

శ్రీ నికితా క్రుష్చేవ్ నాయకత్వంక్రింద ఉన్న మంత్రివర్గంలో విదేశాంగమంత్రిగా తిరిగి నియుకులు అయినతరువాత సుప్రీం సోవియెట్, ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ గ్రోమికో పైవిధంగా ప్రకటించారు అణ్వస్త్రాల నిషేధానికి అంగీకరించనందుకు బ్రిటన్, అమెరికా దేశాలను ఆయన విమర్శించారు

ఈ జాడు ప్రపంచంలో మూడు దేశాలకు మాత్రమే అణ్వస్త్రాలు ఉన్నవని శ్రీ గ్రోమికో మొదట చెప్పారు అవి అమెరికా, బ్రిటన్, రష్యాదేశాలు

"తగినంత వ్యవధి ఉన్నట్లయితే బ్రిటన్ అణ్వస్త్ర నిర్మాణ పరిక్రమ ఇతర దేశాలతో సమానంగా అభివృద్ధి చెందుతుందని నాకు స్తున్నాను కాని సమూలమైన స్థాయిలో కాకపోవడం మూట అటుఉంచి చెప్పకపడకుండా ఉంటుంది రవడానికి హామీ ఏముంది" అని శ్రీ గ్రోమికో ప్రశ్నించారు.

బ్రిటన్, అమెరికాలు కూడా కలిసి కచ్చితంగా ఆలోచనలో మునిగి చర్యగా సోవియెట్ యూనియన్ తీసుకున్న నిర్ణయంతో అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేయాలని మంత్రి పరం ప్రతిపాదించినదని శ్రీ గ్రోమికో చెప్పారు

ఇతర దేశాలు సోవియెట్ యూనియన్‌ను అనుసరించక అణ్వస్త్ర పరీక్షలు కొనసాగించే పక్షంలో, రష్యా ఇకముందు తన భద్రత దృష్ట్యా కొన్ని చర్యలు జరపవలసి వస్తుందని శ్రీ గ్రోమికో చెప్పారు.

శ్రీ గ్రోమికో ప్రకటనకు ప్రతినిధుల హర్షధ్వానాలు చేశారు.

శ్రీ గ్రోమికో ప్రకటన పరిశీలించి సోవియెట్ యూనియన్ తీసుకోబోయే అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేయవచ్చునని గోచరిస్తున్నది

సోవియెట్ యూనియన్ తీసుకున్న అంతిమ ఎత్తుకోలం అనులక్షణ చేది తెలియదు.

తీసుకున్న అణుబాంబులకు, ఉదజని బాంబులకు కూడా వర్తిస్తుంది

అణ్వస్త్రాలు కలిగిన దేశాలలో కొనసాగిన నిలబడడం ఏమీ చేయకుండా అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేసే ఒప్పందంపై సంతకం చేయడానికి సంసిద్ధంగా ఉన్నది. దురదృష్టవశాత్తు సోవియెట్ యూనియన్ ఒక్కటే నని శ్రీ గ్రోమికో చెప్పారు

అణుయుద్ధ ప్రమాదం

అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేసినంత మాత్రాన అణుయుద్ధం వస్తుందనే ప్రమాదం పూర్తిగా తొలగిపోదని రష్యా గుర్తిస్తున్నదని ఆయన చెప్పారు

శ్రీ గ్రోమికో ఇంకా ఇలా చెప్పారు "అందుచేతనే అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేయాలని కోరుతూ కాని తోపాటుగా చరర్యలు ఏమీ లేకుండా అన్నిరకాల అణ్వస్త్రాల నిషేధించడానికి, అణ్వస్త్రాల తయారీ నిలుపుచేయడానికి, ఇప్పుడు నిలువలలో ఉన్న అణ్వస్త్రాలు పంపార్జనగావిచ్ఛేదం చేయడానికి ఇతర దేశాలతో ఒడంబడిక జరుపుకోవడము, కానిని ఆమలు పరచడానికి తగిన పర్యవేక్షక వ్యవస్థ నెలకొల్పడము రష్యా ప్రధాన లక్ష్యమని నుస్పష్టంగా ప్రకటించారు

"అణ్వస్త్రాలు సృష్టించిన మూడు దేశాలు అలాంటి దర్యలు జరిపి చేయకపోవడాని అంతా నిష్పందేహంగా ఆశించాలపట్ట కృతజ్ఞత కలదు ప్రదర్శిస్తుంది అయితే అమెరికా బ్రిటన్ దేశాల ప్రభుత్వాలు అందుకు ఒడంబడడానికి ఇంకా సంసిద్ధంగా లేవు

"అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల మూలంగా పశ్చిమదేశాల ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని పశ్చిమ దేశాల్లో ముఖ్యంగా అమెరికాలో కొందరు వాయకులు తలుస్తున్నారని స్పష్టంగా గోచరిస్తున్నది

"అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల వల్ల కాని, ఆయుధాల పోటీ అంతం చేయడం వల్ల కాని పశ్చిమ దేశాల ఆర్థిక వ్యవస్థకు ప్రమాదం ఏమీ లేదు. అట్లాంటి తలంపుతో తాను అన్నిరకాల అణ్వస్త్రాల పరీక్షలు నిలుపుచేయాలని మంత్రి పరం ప్రతిపాదించినదని శ్రీ గ్రోమికో చెప్పారు

శుద్ధమైన బాంబులు

శ్రీ గ్రోమికో ఇలా అన్నారు "పరీక్షలు నిలుపుచేయడంతో యుద్ధ ప్రమాదం తొలగిపోదని మేము గుర్తిస్తున్నాము ఒక పక్షంవారు కూడా బాంబులు పరీక్షిస్తే ఎదిరి పక్షంవారు కూడా పరీక్షలు జరిపి వారిని మించిపోవడానికి ప్రయత్నిస్తారు

"శుద్ధమైన బాంబులు గురించి కొందరు మనకంటు వచ్చేవిధంగా బ్రాస్తున్నారు. ఇది ప్రధాన సమస్యనుంచి ప్రజల దృష్టి మరల్చడానికి చేస్తున్న ప్రయత్నం

"యుద్ధం నిరోధించడానికి అణుబాంబులు, ఉదజని బాంబులు అవసరమని అమెరికాలో కొందరు తలుస్తున్నారు అమెరికా మాజీ అధ్యక్షుడు శ్రీ ట్రూమన్ చేసినదే కాకుండా చేస్తున్నారు హిరోషిమా, నాగసాకీలమీద అణుబాంబులు వేయడాన్ని సమర్థించడానికి శ్రీ ట్రూమన్ ప్రయత్నించారు.

"అణ్వస్త్రాలవల్ల ప్రజలకు మేలు చేకూరుతుందని చెప్పడానికి వాడు ప్రయత్నిస్తున్నారు ఇది కాంతి రక్షణకు, మానవజాతి క్షేమానికి ధనంకరమైనదాదం

"అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని ప్రతిఘటించేవారు, కానిమూలంగా అణ్వస్త్రాల తయారీ నిలచిపోతుందని భయపడుతున్నారు ఇది అణ్వస్త్ర పరీక్షల నిషేధాన్ని బలపరిచే విషయం ఈ నిషేధం ఉత్తర అట్లాంటిక్ సంధి సంస్థలో వున్న ఉత్తరపరుల ఉద్రేకం చల్లారడానికి తోడ్పడినా చాలు"

అణ్వస్త్ర పరీక్షలు నిలుపు చేయాలంటూ శ్రీ గ్రోమికో చేసిన ప్రతిపాదన అమలుపరచమని సుప్రీం సోవియెట్ అధికారరీత్యా ప్రభుత్వానికి రష్యా చేసినదని సోవియెట్ వార్తాసంస్థ 'టాస్' బట్టబయలుచేసింది

పశ్చిమ జర్మనీలో హర్షం

బాన్, మార్చి 31: అణ్వస్త్ర పరీక్షల నిలుపుచేయడానికి రష్యా జరిపిన నిర్ణయం "ఇకముందు జరిగే నిరాయుధీకరణ రాయబారాలకు చాలా సహాయకరంగా ఉంటుం"దని పశ్చిమ జర్మనీ చాన్సలర్ డెబెనౌర్ పార్టీ (ప్రతినిధులు) ప్రధాన ప్రతినిధి శ్రీ ఫ్రిట్జ్ హైన్ ఈరోజున చెప్పారు.

"ఈ నిర్ణయం మాకు ఆశ్చర్యం కలిగించలేదు. దీనిని శేషలం ప్రచారంగా పరిగణించ కూడదు. అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేసి, రేడియో ధార్మిక కణికలిగిన అణురజం మూలంగా కలిగే విపత్తునుంచి మానవజాతిని రక్షించడానికి తోడ్పడితే దర్యగా పరిగణించాలని శ్రీ హైన్ విజ్ఞప్తి చేశారు

(3 వ పేజీ చూడుడు)

సిమెంటు పరిశ్రమ వేతనాల నిర్ణయ సంఘం ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 31 భారతప్రభుత్వం సిమెంటు పరిశ్రమలో వేతనాల నిర్ణయానికి త్రైపక్ష సంఘమును ఏర్పాటు చేశారు. దీనికి బొంబాయి కార్మిక న్యాయస్థానం అధ్యక్షుడు శ్రీ ఎం ఆర్ మెహరీ అధ్యక్షుడు

న్యాయమైన వేతనాల సంగతి పరిశీలించిన సంఘం తమ నివేదికలో సూచించిన సూత్రాలను అనుసరించి ఈసంఘం వేతనాలను నిర్ణయించడమే గాక, బోనస్ చెల్లింపుకుకూడా కొన్ని సూత్రాలు నిర్ణయించారు

సంఘంలో సర్దార్ జోగేంద్రసింగ్ జాతీ డి. టి లక్ష్మీదాస (స్వతంత్రప్రతిపత్తులు), శ్రీ పి కె మిశ్రా, శ్రీ ఎ హెచ్ బాల్మియా (యజమానుల తరఫున), శ్రీ బోమన్‌భాయ్ పి. దవే, శ్రీ బి యం. మొయినుద్దీన్ (కార్మిక ప్రతినిధులు) సభ్యులుగా వున్నారు

బుల్గానిన్‌కు స్టేట్ బ్యాంక్ అధ్యక్షపదవి

పెద్దమార్పు లేకుండా సోవియట్ మంత్రివర్గ పునర్నిర్మాణం

మాస్కో, మార్చి 31: సోవియట్ మాజీ ప్రధాని మార్షల్ నికొలాయ్ బుల్గానిన్‌ను స్టేట్ బ్యాంక్ (గోస్ బ్యాంక్) అధ్యక్షునిగా నియమించినట్లు శ్రీ నికితా క్రుష్చేవ్ క్రెమ్లిన్‌లో జరిగిన సుప్రీం సోవియట్ ఉభయసభల సంయుక్త సమావేశంలో ప్రకటించారు. మంత్రివర్గంలోని మార్పులనుకూడా ప్రధాని శ్రీ క్రుష్చేవ్ తెలిపారు కాని మంత్రివర్గంలో అంతపెద్దమార్పు ఏమీ లేదు

శ్రీ క్రుష్చేవ్ ఈ ప్రకటన చేస్తున్న సమయంలో ప్రస్తుతం స్టేట్ బ్యాంక్ అధ్యక్షుడుగా వున్న శ్రీ వి యఫ్ బాబోవ్ కూడా ఉన్నారు.

నూతన మంత్రివర్గంలో విదేశాంగ మంత్రిగా శ్రీ గ్రోమికో, ప్రధాన ఉప మంత్రిగా శ్రీ మికోయాన్, ఆర్థిక మంత్రిగా శ్రీ ఎ జి జ్వెరెవ్, రక్షణ మంత్రిగా మార్షల్ రోడియోన్ మాలినోవస్కీ ఉన్నారు

కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుమండలిలో మార్పు సభ్యుడుగా వున్న శ్రీ ఫ్రోల్ కోజ్లోవ్ శ్రీ మికోయాన్‌తోపాటు ప్రధాన ఉపమంత్రిగా నియమించారు శ్రీ అలెక్సీ కోసిగిన్‌తో అలెగ్జాండర్ జాసియాడ్కో ఉపమంత్రిగా చేరారు.

నూతన మంత్రివర్గంలో శ్రీ క్రుష్చేవ్‌కు ప్రధాన సహచరులు వీరు ప్రథమ ఉప ప్రధానులు — ఫ్రోల్ కోజ్లోవ్, శ్రీ మికోయాన్; ఉప మంత్రులు కోసిగిన్, పుజ్నర్, దిమిత్రి ఉస్తినోవ్, అలెగ్జాండర్ జాసియాడ్కో, అలెక్సీ కోసిగిన్, పుజ్నర్, ఉస్తినోవ్‌లు ఇదివరలో ప్రథమ ఉప ప్రధానులుగా ఉన్నారు.

బుల్గానిన్ ప్రభుత్వంలో వి 19 మంత్రులను తిరిగి ఆపదవులలోనే నియమించారు భిన్నదేశపు అధ్యక్షుడుగా తిరిగి జనరల్ ఇవాన్ సెరోవ్‌ను నియమించారు దేశాంతర మంత్రిగా శ్రీ యస్ పి దుడోరోవ్‌నే మరల నియమించారు.

గోస్ బ్యాంక్ అధ్యక్షునికి సామాన్యంగా మంత్రిపన్న హోదా ఉంటుంది అందువల్ల తాయన పేరు కూడా మంత్రివర జాబితాలోనే ఉంటుంది

ఐతే శ్రీ బుల్గానిన్ తిరిగి "ముఖ్య మంత్రివరం"లోనికి వచ్చే అవకాశం లేదని తెలుస్తోంది ప్రస్తుతం ఈ మంత్రివర్గంలో శ్రీ క్రుష్చేవ్, ఆయన సహచరులు అధికారుగా ఉన్నారు

శ్రీ బుల్గానిన్ ఇరవై ఏళ్ల క్రితం నిర్వహించిన పదవికి తిరిగి వెళ్లారు ద్వితీయ ప్రపంచ యుద్ధానికి, మాస్కో మేయరు కావడానికి ముందు శ్రీ బుల్గానిన్ స్టేట్ బ్యాంకు అధ్యక్షుడుగా ఉన్నారు

ఐతే తాయన క్రొత్తపదవిలో పార్టీలో తాయన హోదా ఏమిటనే ప్రశ్న రాకమ్మ సోవియట్ కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షుమండలి 15 సభ్యులలోను ఇప్పుడేయన ఒకరు ప్రభుత్వవిధానాల పన్నిటినీ ఈ మండలే నిర్ణయిస్తుంది గోస్ బ్యాంక్ అధ్యక్షుపదవిలో ఉన్నవారిని పార్టీలో ఇంతప్రధానమైన స్థానంలో ఉంచడం కమ్యూనిస్టుపార్టీ పాంప్రదాయాలకు విరుద్ధం

తూర్పుపాకిస్తాన్ గవర్నరుకు ఉద్వాసన

సొంత పార్టీ ప్రభుత్వంకోసం ప్రస్తుత మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసిన ఫలితం

కొత్త గవర్నరుగా హమీదాలీ: మళ్లీ అతావుర్ ప్రభుత్వం ఏర్పాటు

కరాచీ, మార్చి 31 రాష్ట్రంలోని అవామీలీగ్ మిశ్రమ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసిన ఫలితంగా తూర్పు పాకిస్తాన్ గవర్నర్ శ్రీ ఫజ్లుల్ హక్‌కు పాకిస్తాన్ అధ్యక్షుడు శ్రీ మీర్జా ఉద్వాసన చెప్పారు హక్ స్థానంలో గవర్నరుగా అధ్యక్షుడు నియమించిన రాష్ట్రప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ హామిద్ అలీచేత ప్రమాణం స్వీకరింపజేయడానికి తూర్పు పాకిస్తాన్ ప్రధాన న్యాయమూర్తి అంగీకరించలేదు కృషిక్ శ్రామిక్ పార్టీనాయకుడు శ్రీ అబుహుస్సేన్ సర్కార్ చేత గవర్నర్ హక్ కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయించారు ఈ పార్టీని నెలకొల్పినది ఫజ్లుల్ హక్ ఈ సంఘటనలన్నీ రెండు గంటల వ్యవధిలో జరిగాయి కొత్త గవర్నరు ఈ మంత్రివర్గాన్ని రద్దుచేసి, తిరిగి మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయాలని అవామీలీగ్ నాయకుడు కోరారు

శ్రీ హక్‌ను బర్తరఫ్ చేసినట్లు మాత్రమే అధికారప్రకటనలో పేర్కొన్నారు ఇందుకు కారణాలేమీ తెలియజేయలేదు. శ్రీ హక్ స్థానంలో నూరుల్ అమీన్ ప్రధాన న్యాయమూర్తి నియమితులయినారు

తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రి శ్రీ అతావుర్ రహమాన్‌ఖాన్‌ను కాబినెట్ రద్దు చేయవలసిందని గవర్నరు కోరారనీ, అందుకు ముఖ్యమంత్రి అంగీకరించనందుకు ప్రభుత్వాన్ని గవర్నరు బరతరఫ్ చేశారనీ ఢాకాలో వెలువడిన అధికారప్రకటనలో పేర్కొన్నారు

కాబినెట్ సమావేశంలో తగినబలం లేనందున శ్రీ రహమాన్‌ఖాన్ కాబినెట్ రద్దు చేయవలసిందని గవర్నరు కోరినట్లు కూడా తాత్కాలికంగా పేర్కొన్నారు

స్వీట్లాండ్‌లోని పాకిస్తాన్ రాయబారి డాక్టర్ ఎ యం మాలిక్ తూర్పు పాకిస్తాన్ గవర్నరుగా నియామకం కావచ్చునని అధికారవర్గాలద్వారా తెలుస్తోంది అవామీలీగ్, కాంగ్రెస్ పక్షాలు శ్రీ అతావుర్ రహమాన్‌ఖాన్ నాయకత్వంలో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటుచేశాయి.

అవామీలీగ్ మంత్రివర్గాన్ని బర్తరఫ్ చేసిన విషయం తెలియగానే, కేంద్రమంత్రివరం సమావేశమై గవర్నరుగా శ్రీ హక్‌ను తొలగించవలసిందని అధ్యక్షునికి విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది కేంద్రమంత్రివర సలహాప్రకారం శ్రీ హక్‌ను తక్షణమే గవర్నరు పదవినుండి తొలగిస్తూ అధ్యక్షుడు ఉత్తర్వు చేశారు

కాన్పూర్‌లో అవామీలీగ్ మంత్రివర్గం ఏర్పడి 21 నెలలైంది

శ్రీ అతావుర్ రహమాన్ ఖాన్ మంత్రివర్గాన్ని రద్దు చేసి, ప్రతిపక్ష నాయకుడు శ్రీ సర్కార్‌ను మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవలసిందని గవర్నరు కోరారనీ, ఇందుకు శ్రీ సర్కార్ అంగీకరించారనీ, తక్షణమే ముఖ్యమంత్రిగా ఆయన ప్రమాణం స్వీకరించారనీ ఢాకా నుండి వెలువడిన ప్రకటనలో పేర్కొన్నారు.

శ్రీ రహమాన్‌ఖాన్‌ను రాజీనామా ఇవ్వవలసిందని శ్రీ హక్ కోరుతూండగా, శాస్త్రి కాబినెట్ సమావేశం తీర్మానం చేయవలసిందని నిన్న రాత్రి శ్రీ రహమాన్‌ఖాన్ గవర్నరుకు చెప్పారు తాను చెప్పిన విషయంతో నేడు మధ్యాహ్నంలోగా గవర్నరు నుండి ఎలాంటి కబురూ రాలేదని శ్రీ ఖాన్ తెలిపారు

నిన్న కాబినెట్ సమావేశంలో రహమాన్ ఖాన్ మంత్రివర్గం అత్యంత తీవ్రపరిస్థితిని ఎదుర్కొవలసివచ్చింది ఓటింగ్ సమయంలో ప్రతిపక్షంలోని జాతీయ అవామిఫ్రాంట్ సభ్యులు 26 మంది ప్రభుత్వానికి అనుకూలంగా ఓటువేయడంవల్ల, ప్రభుత్వానికి అనుకూలంగా 181 ఓట్లు, వ్యతిరేకంగా 121 ఓట్లూ వచ్చాయి దీనివల్ల నిశ్చయంగా తేలింది ఏమంటే- మాలానా భషానీ నేతృత్వంలో జాతీయ అవామి పార్టీ, సంప్రదాయవాది నేతృత్వంలో అవామిలీగ్ సభ్యులు ప్రభుత్వంతో కలియకపోతే, ప్రతిపక్షం కన్నా ప్రభుత్వానికి 11 ఓట్లు తక్కువగా ఉంటాయి

అధ్యక్షుని పాలనకు గాని, ఇతర వర్గాలలో కలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని గాని ఏర్పాటు చేసేందుకుగాని ప్రస్తుత మంత్రివర్గాన్ని పడగొట్టకూడదని, ఈ విషయంలో ప్రతిపక్షంలో కలియకూడదనీ సరిహద్దు జాతీయ అవామీపార్టీ నిర్ణయించింది

తిరిగి కొత్త ముఖ్య మంత్రి బర్తరఫ్

నూతనగవర్నరు చర్య: మళ్లీఖాన్ ప్రమాణస్వీకారం

ఢాకా, ఏప్రిల్ 1 తూర్పు పాకిస్తాన్ ముఖ్యమంత్రిగా కృషిక్ శ్రామిక్ పార్టీనాయకుడు శ్రీ అబుహుస్సేన్ సర్కార్ పదవీ స్వీకారం చేసిన 12 గంటలలో క్రొత్తగవర్నరు శ్రీ హమీద్ అలీ శ్రీ సర్కార్‌ను బర్తరఫ్ చేశారు. శ్రీ హక్ తొలగించిన ముఖ్యమంత్రి శ్రీ అలీఖాన్ రహమాన్ ఖాన్‌ను మంత్రివర్గం ఏర్పాటు చేయవలసిందని శ్రీ హమీద్ అలీ కోరారు. శనివారం సాయంత్రం 5.11-30కు శ్రీ రహమాన్‌ఖాన్ ముఖ్యమంత్రిగా ప్రమాణం స్వీకరించారు.

విజయవాడ - గుంటూరు, విజయవాడ - బందరు మార్గాలు స్వాధీనం: ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

జాతీయం కాని చోట్ల ఇకపై బస్సులకు విరివిగా అనుమతులివ్వాలని ప్రభుత్వ నిర్ణయం

['ఆంధ్రపత్రిక' ప్రతినిధి]

విజయవాడ, ఏప్రిల్ 1 కృష్ణాజిల్లాలో బస్సు రవాణాను జాతీయంచేసే కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి ప్రారంభోత్సవం జరిపారు విజయవాడ-గుంటూరు, విజయవాడ-మచిలీపట్నం బస్సుమార్గాలు రెండు మాత్రమే నేడు ప్రభుత్వం స్వాధీనం చేసుకొన్నది నెమ్మదిమీద తతిమ్మా మార్గాలుకూడా జాతీయ మవుతాయని ముఖ్యమంత్రి చెప్పారు

ప్రస్తుతం జాతీయం చేయని మార్గాలలో ఇప్పుడు బస్సులు నడుపుకొంటున్నవారికి, ఇకమీద విరివిగా అడిగినన్ని బస్సులకు అనుమతులు ఇవ్వడానికి ప్రభుత్వం నిశ్చయించిందని ముఖ్యమంత్రి ప్రకటించారు

ఇప్పుడు వశం చేసుకొన్న రెండు మార్గాలలోనూ, ఎక్కువసార్లు బస్సులు తిరిగే యేర్పాటు చేస్తున్నామని, ప్రయాణీకులకు సౌకర్యాలు కూడా అధికం చేస్తున్నామని శ్రీ సంజీవరెడ్డి తెలియజేశారు.

ఉత్సవం బస్సుస్టాండులో ప్రత్యేకంగా వేసిన పందిరి క్రింద జరిగింది జిల్లా కలెక్టరు శ్రీ ఎ చంద్రశేఖరం (శ్రీ ఎం ఎస్ మూర్తి దక్షిణార్జిత్ సివిల్ సూపరింటెండెంటు, దివిజనల్ అడిషనల్ సూపరింటెండెంటు రామకృష్ణ, శ్రీ యం వి కృష్ణారావు, పురపాలక సంఘాధ్యక్షుడు శ్రీ జంధ్యాల దక్షిణామూర్తి, ఉపాధ్యక్షుడు శ్రీ టి వెంకటేశ్వరరావు, రోడ్డురవాణా సంస్థ అధ్యక్షుడు డాక్టరు యం రంగయ్య ఉత్సవంలో పాల్గొన్నారు

హైదరాబాదునుండి రైలు ఆలస్యంగా వచ్చినందున ముఖ్యమంత్రి గంట ఆలస్యంగా వచ్చారు

శ్రీ సంజీవరెడ్డి ఇల్లా చెప్పారు "ఇకనుండి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం బస్సు రూట్లకు ఏ విధమైన నిర్బంధం లేకుండా ఎవరు అడిగితే వారికి జాతీయంకాని మార్గాలలో బస్సులను నడిపేందుకు విరివిగా అనుమతి ఇవ్వాలని నిర్ణయించింది

బస్సు రవాణాలో పోటీని నివారించి జన సమ్మర్దం లేకుండా విశ్రాంతిగా ప్రయాణంచేసే సౌకర్యం కలిగించటంకోసం ఈ విధానమును అవలంబించాం బస్సులను తీయం చేయాలని తలపెట్టినప్పుడు ఇది ఇంత ప్రధానము, ప్రాముఖ్యమైన విషయం అవుతుందని గాని, ఇంత దుమారం తుపాను రేగుతుందని అనుకోలేదు ఇది ప్రత్యేకంగా కొన్ని జిల్లాలకు, వ్యక్తులకు సంబంధించిన విషయంగాదిది ఇప్పుడున్న బస్సులను నడిపేవారి కొంపలు మూలపడ్డాయని, సమంగా కలుగచేయాలనే ఉద్దేశ్యం లేదు ప్రజలందరు సంతోషించి అభినందిస్తారనుకున్నాను బస్సుయజమానులకు ప్రత్యామ్నాయంగా వసతులు కల్పిస్తామని మాట ఇచ్చాం అయినా లాభం లేకపోయింది ప్రశ్నలంగారి పద్ధతి తిరిగి పొందిన వాడిని గాబట్టి, ఎన్ని అడ్డంకులు వచ్చినా ఈ విషయం ఏమిటో నమ్మాడాని లంగరు వేసుకొని కూర్చున్నాను బస్సులను నడిపటం లాభం కోసమే అనుకోండి జాతీయీకరణ కూడా పరపత్యం వుండాలి ప్రయాణీకులకు కష్టం లేకుండా ప్రయాణం లేకుండా బస్సులను నడిపేందుకు ప్రభుత్వం బస్సు రవాణాను జాతీయం చేస్తున్నాం జిల్లా కాజీయాలతో సంబంధంలేని ప్రధాన కార్యదర్శి అన్నారు దుగా, గుర్రప్రపాద జనరల్ మేనేజరుగా ఏర్పాటుచేసినప్పుడు సమర్థంగా నడుపుదలచాం ఈ పంపులో ప్రయాణీకుల ఇబ్బందులు గూర్చి సౌకర్యాలు కలుగజేయాలని గూర్చి ఆలోచించవలసి వచ్చింది రంగయ్య, జనాబ్ మొహిద్దీన్ సభ్యులుగా వున్నారు.

కృష్ణాలోనే జాతీయం చేయడం ఎందుకు

కృష్ణాజిల్లాలోనే ఎందుకు ప్రారంభించాలనీ, గుంటూరు, కడపజిల్లాలను ఎందుకు వదిలేయాలని కొందరడిగారు ఆంధ్రప్రదేశ్ ఏర్పడక పూర్వమే హైదరాబాదులో రోడ్ రవాణా జాతీయమై వుంది హైదరాబాదు-విజయవాడల మధ్య బస్సులు నడుపుతూ వున్నాయి అన్నిచోట్ల ఒకేసారి జాతీయం చేయాలంటే కార్యాలయాలు ఏర్పాటు చేయటానికి చాలా వ్యయం అవుతుంది నిదానంగా అన్ని జిల్లాలకు ఈ విధానం అమలు జరుగుతుంది

ఐదేళ్లనాటి బస్సులు ఉన్నవారికి సదుపాయం

ప్రస్తుతం బస్సులు నడిపే వారిదగ్గర ఐదేళ్ల నాటిబస్సులు ఉంటే ఇతరమార్గాలలో నడిపేందుకు అనుమతి ఇవ్వాం అకస్మాత్ మూడు సంవత్సరాల వరకు నడిపే అవకాశం ఇస్తాం. అంతకన్న పాతబస్సులు ఉంటే మాధ్యస్థతే ఏమీ లేదు వారిమీద లాభం సంపాదించే తుంటారి వారు. వ్యక్తిగతంగా ఎవరినీ బాధ చేద్దామనిగాని, బస్సుపరుచ్చామని గాని మాకు ఉద్దేశ్యం కాదు అది నిరూపించు కోవేందుకు ఎవరు ఎన్ని బస్సులు నడుపుతో దలచినా అందరికీ అనుమతిస్తాం, జాలరుబస్సులు నడిపే పోట పదిబస్సులు నడపటానికి అనుమతి ఇవ్వదలచాం అందువలన ప్రయాణీకుల రద్దీతగ్గి ఎక్కువ సౌకర్యంకూడా ఏర్పడుతుంది. ఇది ప్రభుత్వ విధానంగా నిర్ణయించి హైదరాబాదునుండి వచ్చిన ఖాళీ పేటలో సంతకం పెట్టి వచ్చాను"

పనివారందరికీ ఉద్యోగసౌకర్యం

"బస్సు పనివారలు గూర్చి మాట్లాడుతూ జాతీయం చేసుకున్న మార్గంలో పనిచేస్తున్న వారిని అర్హతతో నేమీ తీసివేయకుండా అందరినీ తీసుకుంటాం" అని చెప్పారు

"అనుభవంమీద కొత్త ఏర్పాట్లు అవసరం చేసుకోవచ్చును. ఇప్పుడు పనివారు ఒకవ్యక్తి ధర్మంపైన ఆధారపడవలసివుంది కేవలం జీతంతోనేగాక పనివారు చేసుకోవడం కూడా పని చేసుకున్నామని అనుకోవాలి కాబట్టి వారికి విశేష సౌకర్యాలు కలుగచేస్తాం జీతాలు అతి క్వాదనము, మీ అందరి అతిక్వాదనము, బస్సు ఆపరేటర్ల అతిక్వాదంతో సమర్థంగా ప్రభుత్వం బస్సులను నడిపి ప్రజలకు సేవ చేయగలదని ఆశిస్తున్నాను" అని ముఖ్యమంత్రి చెప్పారు.

కార్ఖానాకు శంకుస్థాపన

తరువాత ముఖ్యమంత్రి కార్ఖానాకు శంకుస్థాపన చేశారు గుంటూరు పోయే మొదటి బస్సుకు ప్రారంభోత్సవం జరిపారు ఆంధ్రా మోటారు వర్కర్స్ ఫెడరేషన్, కృష్ణాజిల్లా మోటారు రవాణాదారుల సమితి, గుంటూరు, గుంటూరు మోటారు వర్కర్స్ యూనియన్ ముఖ్యమంత్రిని అభినందించి విజ్ఞాపనపత్రం సమర్పించారు.

ఆ తరువాత ముఖ్యమంత్రి ఉండవల్లి వెళ్ళారు

(2 వ పేజీ చూడుడు)

గంటల పంచాంగం

శ్రీ విలంబనామసంవత్సర చైత్రశుక్లత్రయోదశి 1958 మార్చి ఏప్రిల్ 2 బుధవారం
సూ॥ త్రయోదశి 16 44 పూర్వాహ్ణ 19 39 తే॥ సర్యోదయం 6-42 కు సర్యాస్తమయం రా 1-48 ల 6-12 కు
సూ॥ చతుర్దశి ఏప్రిల్ 3 గురువారం సూ॥ చతుర్దశి 18-1 ఉద 16-52 సర్యోదయం 28 56 ల 1-17 కు

ఆంధ్రపత్రిక
ఉదయకాలపు దినపత్రిక
పరమత యుక్తిమతము తన మతమందున్న కొనిపోవుటకు నని పేయుకునికి !
పరాయణము పరమధర్మపథకము మెల్లన్
(మహాభారతము)

శ్రీ విలంబ నామసంవత్సర చైత్రశుక్లత్రయోదశి
బుధవారం

రష్యా నిర్ణయం

అణ్వస్త్ర పరీక్షలను ఆపివేయడానికి సోవియట్ రష్యా నిశ్చయించుకున్నట్లు విదేశాంగ మంత్రి శ్రీఆండ్రీగ్రోమికో వెల్లడించారు రష్యా నిర్ణయాన్ని పురస్కరించుకుని బ్రిటన్, అమెరికాలు కూడా అణ్వస్త్ర పరీక్షలను విరమింపక పోవచ్చును అటుతరువాత అయినా అణ్వస్త్రాల నిషేధం, నిరాయుధీకరణలకు ప్రాతిపదికగా ఈ పరీక్షలను శాశ్వతంగా నిలిపివేయడంపై ఒప్పందం కుదుర్చుకొనడానికి ప్రయత్నించాలి.

గోపాలరెడ్డికి ఇచ్చేశాఖలో మార్పు

ఆర్థికశాఖలో రాబడి ఖర్చు విభాగంపై ఆధ్యర్యం

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 31: ఆరోగ్య వ్యవహారాలశాఖను ప్రత్యేకంగా ఏర్పాటు చేసే ఉద్దేశంతో శ్రీ కొణిజేటి గోపాలరెడ్డిని ఈ శాఖ సహాయమంత్రిగానూ, శ్రీమతి కాంతాకుమారి పిన్నాను ఉపమంత్రిగానూ నియమించారు కాని ఈ శాఖను ప్రత్యేకంగా ఏర్పాటుచేసి నిలబెట్టలేదని పరిశీలన అనంతరం తేలింది ఆదికాశ, ఆరోగ్యశాఖలతో ఆరోగ్య వ్యవహారాలను ప్రత్యేకంగా సహాయ, ఉపమంత్రులను నియమించడానికి కూడా వీలు లేదని తేలింది. ఇందువల్ల శ్రీ గోపాలరెడ్డి ఆరోగ్యశాఖలో ఆ యా (రెవన్యూ) ఖర్చుల విభాగానికి సహాయమంత్రిగానూ శ్రీమతి పిన్నాను ఉపవిభాగం ఉపమంత్రిగానూ నియమిస్తారు. ప్రస్తుతం ఉపవిభాగం వ్యవహారాలను చూస్తున్న జలీల్ ఖాన్ ఖీమా వ్యవహారాలను చూస్తారు.

జాతీయ అభివృద్ధి మండలి సమావేశం

ఏప్రిల్ ఆరుదు వారంలో జాతీయాభివృద్ధిమండలి సమావేశం జరుగుతుందని తెలుస్తోంది దేశంలోని సంపదను విదేశీమారక ద్రవ్యాన్ని వృద్ధిలో పెట్టగల్గిన వ్యవసాయ ప్రణాళికను అమలు చేసే విషయాన్ని కీలు పరిశీలిస్తారు.

హైదరాబాదులో విధ్వంసాలు

హైదరాబాదు, ఏప్రిల్ 1: కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలశాఖ సహాయ మంత్రిగా నియమితులైన డాక్టరు కొణిజేటి గోపాలరెడ్డి నిన్న రాత్రి ఢిల్లీకి బయలుదేరి వెళ్ళిన సందర్భంలో జాంబర్లి సేవనులో అయిన సమావేశంలో అధికారులూ అనధికారులూ శ్రీ గోపాలరెడ్డికి పుష్పగుచ్ఛాలను శ్రీ గోపాలరెడ్డికి పూలదండలను సమర్పించారు

న్యాయస్థానాల రుసుంచట్టం అమలు

తెలంగాణాలో ఇదివరకు చట్టాలకు స్వస్తి

హైదరాబాదు, ఏప్రిల్ 1: తెలంగాణాలో ఇంతవరకూ అమలులో ఉంటూవచ్చిన రెండు హైదరాబాదు చట్టాల ప్రకారం 1956 ఆంధ్ర న్యాయస్థానాల రుసుం, వాటాల విలువ చట్టం ప్రకారం ఇవాళ్టి నుంచీ తెలంగాణా ప్రాంత న్యాయస్థానాలకు రుసుం వెల్లించాలి. 1956 ఆంధ్ర న్యాయస్థానాల రుసుం, వాటాల విలువ చట్టం నిన్నటిదాకా ఆంధ్ర ప్రాంతంలో మాత్రమే అమలులో ఉంటూవచ్చింది రాష్ట్రాలు అంతటా ఒకే విధమైన చట్టాలు అమలులోకి రావడానికి వీలుగా తెలంగాణాలో ఇంతవరకూ అమలులో ఉంటూవచ్చిన 1324 వ ఫసలీ హైదరాబాదు న్యాయస్థానాల రుసుం చట్టం, 1718 వ ఫసలీ హైదరాబాదు వాటాల విలువచట్టం రెండుచట్టాలూ బదులు ఆంధ్రచట్టాన్ని తెలంగాణాలోకూడా అమలుజరిపే సవరణ బిల్లును కొనసభలో ప్రవేశపెట్టారు.

రష్యా నిర్ణయం ఆయుధాలపోటీ అంతంకావడానికి ఏ విధంగా సాయపడుతుందనికూడా వారు చెప్పారు

వేగా ఆయా రకాల అణ్వస్త్రాల తయారీ యత్నాలు ఆపేస్తే బాగా కొనసాగించే స్వేచ్ఛక్రింద కూడా రష్యాకు ఉంటుందని వారు సూచించారు.

బ్రిటిష్ పార్లమెంటుకు సుప్రీం సోవియెట్ విజ్ఞప్తి

మాస్కో, మార్చి 31 అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలకు సుప్రీం సోవియెట్ బ్రిటిష్ పార్లమెంటుకు విజ్ఞప్తి చేసినట్లు సోవియెట్ పార్లమెంట్ అధ్యక్షుడు శ్రీ కె. టి. మిరోషినికోవ్ ఈ విజ్ఞప్తిచేసినట్లు సుప్రీం సోవియెట్ బ్రిటిష్ పార్లమెంటుకు తెలియపరచినది.

రష్యా క్రింద టి ఏడాది డిసెంబరులో ప్రతిపాదించినట్లుగా ఈ ఏడాది జనవరి 1 వ తేదీని అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేయడానికి అమెరికా, బ్రిటన్ అంగీకరించకపోయినందున సుప్రీం సోవియెట్ విచారం వెలిబుచ్చినది

ఐక్, డల్లెస్‌ల చర్చలు

వాషింగ్టన్, మార్చి 31: అమెరికా అధ్యక్షుడు శ్రీ ఐసెన్‌హోవర్, విదేశాంగమంత్రి శ్రీ జాన్ ఫాస్టర్ డల్లెస్ ఈరోజున సోవియెట్ ప్రకటన గురించి చర్చలు జరిపారు.

లోగడ ఏర్పాటు చేసినట్లుగా అమెరికా ఈ వేసవిలో అణ్వస్త్ర పరీక్షలు కొనసాగిస్తుందని విదేశాంగశాఖ ప్రతినిధి శ్రీ లిండన్ బైట్ నేడు చెప్పారు.

బరు 23 నుంచి, 1958 మార్చి 22 వరకూ సోవియట్ రష్యా 39 పరీక్షలను సాగించినట్లు, అమెరికా 1945 జూలై నుంచి ఇంతవరకూ 90 పరీక్షలను సాగించినట్లు, బ్రిటన్ 1952 అక్టోబరు నుంచి 16 పరీక్షలను సాగించినట్లు అమెరికా అణుశక్తి సంఘం వెల్లడించినది అణ్వస్త్రాల తయారీలో రష్యా, బ్రిటన్‌లకంటే అమెరికా అగ్రగామిగా వుంటున్నది రష్యా కంటే ముందుగానే అమెరికా అణ్వస్త్ర పరీక్షల నిలుపుదలనుగురించి, అణ్వస్త్రాల నిషేధంగురించి ఒక నిర్ణయానికి రాగల స్థితిలో వున్నది

అణ్వస్త్రాల పరీక్షల నిలుపుదలను గురించి సోవియట్ విదేశాంగమంత్రి చేసిన ప్రకటనను అమెరికా ప్రభుత్వం వివరంగా పరిశీలించుచున్నట్లు విదేశాంగ శాఖోద్యోగి వెల్లడించారు ఏప్రిల్‌లో జరుపదలచిన పరీక్షలను అమెరికా విరమింపక పోవచ్చును అటుతరువాత అయినా అణ్వస్త్రాల నిషేధం, నిరాయుధీకరణలకు ప్రాతిపదికగా ఈ పరీక్షలను శాశ్వతంగా నిలిపివేయడంపై ఒప్పందం కుదుర్చుకొనడానికి ప్రయత్నించాలి.

అణ్వస్త్ర పరీక్షల నిలుపుదల

(1 వ పుట తరువాయి)

జపాన్ ప్రభుత్వ హర్షం

టోకియో, మార్చి 31: అణ్వస్త్ర పరీక్షలు నిలుపు చేయడానికి రష్యా నిశ్చయించినందుకు జపాన్ ప్రభుత్వం హర్షిస్తున్నదని మంత్రివర్గ ప్రధాన కార్యదర్శి నేటి రాత్రి ప్రకటించారు

ఢిల్లీ అధికారుల సంతృప్తి

న్యూఢిల్లీ, మార్చి 31 అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేయడానికి రష్యా జరిపిన నిర్ణయంపట్ల ఇక్కడి అధికార వర్గాలవారు సంతృప్తి వెలిబుచ్చారు

భారతదేశం మొదటినుంచి అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేయాలని కోరుతున్నదని వారు సూచించారు.

బ్రిటన్ వ్యాఖ్య

లండన్, మార్చి 31 బ్రిటిష్ ప్రభుత్వం నిర్మాణాత్మకమైన దృక్పథంతో సోవియట్ నిర్ణయాన్ని పరిశీలిస్తుందని విదేశాంగశాఖ మంత్రి శ్రీ రిఛర్డ్ బట్లర్ నేటిరాత్రి ప్రకటించారు

శ్రీ బట్లర్ ఇలా చెప్పారు "ఉదజని బాంబు బ్రిటన్ రక్షణకు అవసరం

"రష్యా నిజంగా శాంతి కాంక్షించే ఈ నిర్ణయం జరిపినదని ఆశిస్తున్నాను లోగడ జరిపిన అణ్వస్త్ర పరీక్షలన్నవి సృష్టమైన పరీక్షలు కొనసాగించిన తరువాతే రష్యా ఈ నిర్ణయం జరిపినది

"ప్రమేయా ఇది శాంతికి దోహదమిస్తుందనే దృక్పథంతో మేము దీనిని పరిశీలిస్తాము"

'పర్యవేక్షణకు అవకాశం లేదు'

అమెరికా విమర్శ

వాషింగ్టన్, మార్చి 31 అణ్వస్త్ర పరీక్షలు నిలుపు చేయడానికి రష్యా జరిపిన నిర్ణయంపై అధికారిక వ్యాఖ్యానిస్తూ, నిజంగా పాటిని నిలుపు చేసినది లేనిది తెలుసుకొనడానికి అవకాశం కల్పించడం జరుగలేదని అమెరికా విదేశాంగశాఖ ఈరోజున ప్రకటించినది

విదేశాంగశాఖ ఇలా ప్రకటించినది "పోలియట్ ప్రకటనను అమెరికా ప్రభుత్వం కూలంకషంగా పరిశీలిస్తుంది

"ఏ రాయుధీకరణ రాయబారాల విషయంలోను, కార్యక్రమం విషయంలోను కూడా సోవియట్ యూనియన్ బహిరంగంగా బహిర్గతమైతే అనుసరించిన పద్ధతి ప్రకారం అనుసరించినా నిరాయుధీకరణ విషయంలో వ్యవహరించడానికి రష్యా నిరాకరిస్తున్నది.

"రహస్యంగా చాల అణ్వస్త్రాలు పరీక్షించిన తరువాత సోవియట్ యూనియన్ ఈ ప్రకటనచేసిన సందర్భం గమనార్హం"

లండన్ వర్గాల వ్యాఖ్య

లండన్, మార్చి 31 ప్రస్తుతం అణ్వస్త్రాలు అధికంగా నిలువజేస్తున్న కారణంచేత అణ్వస్త్రపరీక్షలు నిలుపు చేయడానికి రష్యా నిశ్చయించినదని ఇక్కడి పత్రికా పరిశీలకులు తమ వేర్వేరు వ్యాఖ్యలు చెప్పారు.

రష్యా నిర్ణయం ఆయుధాలపోటీ అంతంకావడానికి ఏ విధంగా సాయపడుతుందనికూడా వారు చెప్పారు

వేగా ఆయా రకాల అణ్వస్త్రాల తయారీ యత్నాలు ఆపేస్తే బాగా కొనసాగించే స్వేచ్ఛక్రింద కూడా రష్యాకు ఉంటుందని వారు సూచించారు.

బ్రిటిష్ పార్లమెంటుకు సుప్రీం సోవియెట్ విజ్ఞప్తి

మాస్కో, మార్చి 31 అణ్వస్త్ర పరీక్షల నిలుపుచేయమని సుప్రీం సోవియెట్ బ్రిటిష్ పార్లమెంటుకు విజ్ఞప్తి చేసినట్లు సోవియెట్ పార్లమెంట్ అధ్యక్షుడు శ్రీ కె. టి. మిరోషినికోవ్ నేటిరాత్రి ప్రకటించినది. "మానవజాతి క్షేమదృష్ట్యా ఈ విజ్ఞప్తిచేస్తున్నట్లు సుప్రీం సోవియెట్ బ్రిటిష్ పార్లమెంటుకు తెలియపరచినది.

రష్యా క్రింద టి ఏడాది డిసెంబరులో ప్రతిపాదించినట్లుగా ఈ ఏడాది జనవరి 1 వ తేదీని అణ్వస్త్ర పరీక్షలు నిలుపుచేయడానికి అమెరికా, బ్రిటన్ అంగీకరించకపోయినందున సుప్రీం సోవియెట్ విచారం వెలిబుచ్చినది

1956 లో ప్రపంచ వ్యాపారం; ఉత్పత్తి

సమితి లెక్కలు

న్యూఢిల్లీ, మార్చి 30 1956 లో ప్రపంచంలో వ్యాపారము, జనోత్పత్తి, ఆదివరకు ఎప్పుడూ జరగనంతటి ఎక్కువగా జరిగాయి సమితి 1957 వార్షిక అంకగ్రంథంలో ఈ విషయం వెల్లడిచేయబడింది ఇందులో 150 దేశాలకు సంబంధించిన లెక్కలున్నాయి

ఈ గ్రంథం ప్రకారం 1956 లో భూకంపాలతో సేమి, గనులలో సేమి ఉత్పత్తి 1955 జాబితాన్నా 2½ రెట్లు అధికంగా జరిగింది కొత్తగా రెండు రెట్లు పనుకును హామనుకొయినాయి. బియ్యం వాటాలు 3 రెట్లు దూరం పడిరాయి ఎరువుకుంటలు 80 శాతం పెరిగాయి

1940, 1956 ల మధ్య ప్రపంచం జనాభా 30 శాతం పెరిగినట్లుగూడా ఈ గ్రంథం తెలియజేస్తోంది.

1956 పదిమంజాబితో ప్రపంచం జనాభా 278 కోట్ల 70 లక్షలుగావుంది 1950 లో ప్రపంచం జనాభా 249 కోట 50 లక్షలు, 1940 లో 224కోట 60 లక్షలు, 1920 లో 181 కోటు ఈ జనాభాలో ఆసియాలో 100 కి 50 వంతులు నివశిస్తున్నారు.

1950-56 ల మధ్య ప్రపంచం జనాభా పాలుకు 1.6 శాతంచొప్పున పెరిగింది కొన్ని దేశాలు, తూర్పుజర్మనీ, పరందులలో జనాభా తగ్గింది.

కమ్యూనిస్టు దేశాలుకుపోతే, తక్కిన అన్ని దేశాలలో వస్తూత్పత్తి వ్యవసాయం రెట్లను చూడగా, 1956 లో, 1955 లో కన్నా 4½ శాతం అధికంగావుంది 1950 తో పోలిస్తే, ఈ 1956 ఉత్పత్తి 40 శాతం అధికంగాను, 1938 తో పోలిస్తే 127 శాతం అధికంగాను ఉన్నట్లు తేలింది.

కమ్యూనిస్టు దేశాలలో సూచీ ఉత్పత్తి అధికం అవుతున్నట్లే ఇందులో ప్రకటించిన లెక్కలవల్ల తెలుస్తున్నది కమ్యూనిస్టు దేశాలలో రష్యాను, పోలండు దేశాలలో అమెరికాను, తీసుకుచూస్తే ప్రపంచం వస్తూత్పత్తిలో ఈ రెండుదేశాల వాటాలు ఈ విధంగా వున్నాయి

జాగ్రు! అమెరికాలో ప్రపంచం ఉత్పత్తిలో 30 శాతం ఉత్పత్తి చేసింది రష్యా 19 శాతం ఉత్పత్తి చేసింది

పెట్రోలియం: రష్యా 41 శాతం ఉత్పత్తి చేసింది, అమెరికా 42 శాతం ఉత్పత్తి చేసింది

విద్యుచ్ఛక్తి అమెరికా 10 శాతం ఉత్పత్తి చేసింది. రష్యా 11 శాతం ఉత్పత్తి చేసింది

సిమెంటు రష్యా 11 శాతం ఉత్పత్తి చేసింది. అమెరికా 41 శాతం ఉత్పత్తి చేసింది.

ఉక్కు:—అమెరికా 37½ శాతం ఉత్పత్తి చేసింది. రష్యా 17½ శాతం ఉత్పత్తి చేసింది.

మోటారు వాహనాలు:—ప్రపంచం ఉత్పత్తిలో 100-కి 60 అమెరికాలోను, 4 రష్యాలోను తయారయినాయి

1948, 1956 ల మధ్య 15 ఆసియా రాజ్యాలు తమ పారిశ్రామిక వస్తూత్పత్తిని బాగా పెంచుకున్నాయి ఈ రాజ్యాలలో భారతదేశం, పాకిస్తాన్‌లు కూడా వున్నాయి ఈ 15 దేశాలలో పారిశ్రామిక వస్తూత్పత్తి 149 శాతం పెరిగింది కాగితం పరిశ్రమ, ఖనిజ పరిశ్రమ, రసాయన పరిశ్రమ, లోహ పరిశ్రమలు బాగా అభివృద్ధి చెందాయి,

1955 కంటే 1957లో ఎగుమతులు పెరిగాయి ధరలు పెరిగాయి ధరలు 2 శాతం పెరిగాయి. ఎగుమతులు 11 శాతం పెరిగాయి

ఈ తరువాతి వ్యాపారం డాలర్ ప్రాంతం వాటా 81½ శాతం, 1955 వాటికన్నా 3 శాతం పెరిగింది డాలర్ ప్రాంతం దిగుమతులు మాత్రం పెరగలేదు అవి 25 శాతం దగ్గరలోవున్నాయి

స్టెర్లింగ్ ప్రాంతం ఎగుమతి వ్యాపారం 1955 వాటికన్నా 1956లో 6 శాతం పెరిగింది దిగుమతి వ్యాపారం 2 శాతం పెరిగింది ఎగుమతి దిగుమతి వ్యాపారాలలో ఈ దేశాల వాటా కూడా తగ్గిపోయింది

మంత్రుల పర్యటన

హైదరాబాదు, ఏప్రిల్ 1 — పౌరసరఫరాలశాఖ మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నిన్నరాత్రి విజయవాడకు బయలుదేరి వెళ్ళారు అక్కడినుంచి గోదావరి, కృష్ణపరం రాజమండ్రి, నీకాకరం, శ్రీకాకుళం వెళ్ళి 6 వ తేదీన ఇక్కడికి తిరిగి వస్తారు.

విద్యాశాఖ మంత్రి శ్రీ పట్టాభి రామారావు ఈనెల 5 వ తదారీఖున వస్తారు. అక్కడినుంచి గోదావరి రుకు వెళ్ళి 10 వ తేదీ ఇక్కడికి తిరిగి వస్తారు

వ్యవసాయశాఖ మంత్రి శ్రీ పి తిమ్మారెడ్డి ఈనెల 3 వ తేదీనుంచి వెళ్తారు మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రభుత్వ పాడిపరిశ్రమను తనిఖీచేసి 7 వ ఇక్కడికి వస్తారు.

అన్నామలై విశ్వవిద్యాలయం నిరవధికంగా మూసివేత

పరీక్షలు కూడా వాయిదా: విద్యార్థుల చర్యల ఫలితం

అన్నామలైనగర్, మార్చి 31: నిన్న ఉదయం విశ్వవిద్యాలయ ఆవరణలో విద్యార్థులు జరిపిన కొట్లాట చర్యల ఫలితంగా అన్నామలైవిశ్వవిద్యాలయాన్ని నిరవధికంగా మూసివేశారు పరీక్షలను కూడా కొలవరిమితి లేకుండా వాయిదా వేశారు

ఈ మూసివేతను గురించి విశ్వవిద్యాలయ రిజిస్ట్రారు శ్రీ టి డి మీనాక్షి సుందరంపిళ్ళై ఈ విధంగా తెలిపారు. "మార్చి 31 వ తేదీ ఉదయం 8 గంటల నుంచీ విశ్వవిద్యాలయాన్ని మూసివేస్తున్నారు పరీక్షలన్నిటినీ నిరవధికంగా వాయిదా వేశారు విశ్వవిద్యాలయ విద్యార్థి జనతిస్కృతాలన్నిటినీ కూడా మూసివేశారు ఈ పరిస్థితుల లో విద్యార్థులంతా ఈరోజు ఉదయం 11 గంటలకు ఖాళీచేయాలి"

ఆర్, సైన్స్ విద్యార్థులే కొట్లాడుతుంది కాకీదర్యలకు దిగి, విశ్వవిద్యాలయ అధికారులను కొన్నింటిని పాడుచేసినందున వివిధ సంఘాల సమావేశాలన్నీ, విశ్వవిద్యాలయసంఘం సమావేశాన్నీ రద్దుచేసినట్లు అధికారులు తెలిపారు

ఈ సమావేశంలో మూడ్లాడవలసి ఉన్న మద్రాసు విద్యామంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగించడానికి అంగీకరించలేదు సుమారు 500 మంది విద్యార్థులు ఈ రేగింపుగా బయలుదేరి శ్రీ సుబ్రహ్మణ్యం ఉన్న విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుని భవనం చేరారు మంత్రికాదు కానీ విద్యార్థులు కేకలు వేస్తూ, కొందరు కాళ్ళుచుట్టారు కొంతమంది పోలీసులు, ఒక ఇన్‌స్పెక్టరు స్వల్పంగా గాయపడ్డారు బలవంతంగా ఉపాధ్యక్షుని భవనంలో ప్రవేశించాలని విద్యార్థులు ప్రయత్నించారు ఇందువల్ల పోలీసులలాఠీ ప్రయోగంచేశారు. ఇద్దరు విద్యార్థులకు కొద్దిగా గాయాలు తగిలాయి లాఠీలను ప్రయోగించినకొద్దీ నిమిషాలలో విద్యార్థులు దూరంగా వెళ్ళిపోయారు.

ఇంతవరకూ పోలీసులు 29 మందిని అరెస్టుచేశారు పరిస్థితి ప్రశాంతంగానే ఉంది

కలకత్తాలో విద్యార్థుల అరెస్టు

కలకత్తా, ఏప్రిల్ 1: యస్ యస్ యల్ సీ పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులు దుండెగానికి తగినందున, నిన్న 29 మందిని అరెస్టుచేశారు వీరిని నేడు జామీనుపై విడుదలచేసి, పరీక్షలకు హాజరుకావేందుకు అనుమతించారు.

నిన్న ఈ విద్యార్థులు జరిగ్రహ చేపట్టి వ్రాస్తున్నారు. ఈ చేపట్టు చాలా క్రమంగాఉందని శ్రీ విధి ప్రాంతంలోని ఒక కేంద్రంలో విద్యార్థులు ఫీర్యాదులు చేసి, బయటకు వచ్చేశారు. అంతలో ఊరుకోక, తక్కిన కేంద్రాలకు కూడా వెళ్ళి అల్లరి ప్రారంభించారు

పరీక్షలు జరిగే హాలులలో ప్రవేశించేందుకు విద్యార్థులు కుట్రలు పన్నుతున్నారు. మామూలు తెలుపులను కూడా కొన్నింటిని బద్దలుచేశారు. పరీక్షలు నిర్వహిస్తున్న వారిపైనా, విద్యార్థినులపైనా రాళ్ళు రువ్వారు

ఈ సంవత్సరం ఈ నగరంలో ఉన్నంతకాలం పోలీసు కాపలా పెట్టారు నేటికి పరీక్షలు ప్రారంభించి మూడవరోజు

బడ్జెటు పద్దులపై చర్చ

ఆర్థికమంత్రి వుండనక్కర్లేదని సభాపతి తీర్పు

న్యూఢిల్లీ, మార్చి 31: సభాపతి శ్రీ అనంతశయనం అయ్యంగార్ ఇవ్వాళ లోక్‌సభలో బడ్జెటు పద్దులపై చర్చ జరిగేటప్పుడు పద్దులకు సంబంధించిన మంత్రి వుంటే చాలునని ఆర్థిక మంత్రితో సహా ఇతర మంత్రులు లేకపోయినా ఫరవాలేదని నిర్ణయించారు

వివిధ శాఖలు, గృహవసతి, పరిశ్రమలపద్దులపై చర్చ జరుగుతూ వుండేగా జార్ ఖండ్ పక్షానికి చెందిన శ్రీ పైపాల్ సింగ్ బడ్జెటు పద్దులపై చర్చ జరిగేటప్పుడు సభలో ఆర్థికమంత్రి వుండనవసరం లేదా అని అడిగారు.

అడపాదడపా ఈ ప్రశ్న వస్తూనే వుండనీ, అందులోగల సందర్భశుద్ధి ఏమిటో తెలియకుండావుందని ఇక్కడి చెప్పి ప్రతి విషయం అందుకు సంబంధించిన మంత్రులు జవాబు చెప్పారని ప్రధానమంత్రి నెహ్రూ అన్నారు

"ఒకొక్కప్పుడు ఏకే కాలంలో రెండు సభలు జరుగుతూ వుంటాయి అక్కడ వుండవలసి వస్తుంది లేదా ఇతర పనులు అవసరం వుంటాయి ఇక్కడ చెప్పేది వినవలసి తప్పేకాని మంత్రులంతా హాజరవ వుండాలనటంలో అర్థంలేదు" అని ప్రధాన మంత్రి అన్నారు

చేయు మాట్లాడేటప్పుడు ఆర్థిక మంత్రి వుండకపోవడం తరువాతి దగుపుకనే విషయంలో గోడెలే చెప్పకోమా అని పైపాల్ సింగ్ అన్నారు.

రూర్కెలా ఇనుప గనుల అభివృద్ధి

80 లక్షల డాలర్ల అప్పు ఇవ్వాలని జపాన్ నిర్ణయం

టోక్యో, మార్చి 31 భారతదేశానికి 80 లక్షల అమెరికా డాలరు యెన్నుల ఋణం ఇవ్వాలని జపాను ప్రభుత్వం నేడు నిర్ణయించారు రూర్కెలా ప్రాంతంలో ఇనుము గనుల అభివృద్ధికోసం జపాను ప్రభుత్వం ఈ అప్పు ఇస్తున్నది.

అధ్యక్షుడు బి పెనెహోవర్ ప్రత్యేక నిధిపద్దు లభించిన ధన సహాయం ద్వారా భారతదేశంలోని ఇనుముగనుల అభివృద్ధి విషయంలో అమెరికా ప్రభుత్వంతో సహకరించడానికి జపాన్ ప్రభుత్వం ఈ పద్ధతి తీసుకున్నది"

అని జపాను ప్రభుత్వ ప్రతినిధి ఒకరు ఈ విషయమై ప్రస్తావించి అన్నారు. భారతదేశంలో జపాను రాయబారి శ్రీ సిరోషీ వాసుద్వారా, భారతదేశంలో అమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్‌కు ఈ విషయమై అధికారవారు అందజేస్తారని కూడా జపాను ప్రభుత్వం ప్రతినిధి అన్నారు

వైమానిక దళ రజతోత్సవం

కొత్త రఘురామయ్య సందేశం

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 నేడు జరుపుకుంటున్న భారత వైమానికదళ రజతోత్సవ సందర్భంలో రక్షణశాఖ ఉపమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ఈవిధంగా సందేశం పంపారు "వైమానిక శాఖలో పనిచేస్తున్న వారికందరికీ ఈ రజతోత్సవ సందర్భంగా నా హృదయపూర్వకమైన అభినందనలు తెలుపుతున్నాను వైమానికదళం ఇంతవరకూ అత్యంత పౌరుష్యంతోను, క్రమశిక్షణతోను, ఉన్నతి ప్రమాణాలను నెలకొల్పింది ఇకముందుకూడా ఈ దళం ఇదేరీతిని వ్యవహరిస్తుందని ఆశిస్తున్నాను"

ఎయిర్ మార్షల్ యస్. ముఖర్జీ

న్యూఢిల్లీ, ఏప్రిల్ 1 భారత వైమానికదళ 25 వ వార్షికోత్సవం సందర్భంలో వైమానికశాఖాధిపతి ఎయిర్ మార్షల్ యస్ ముఖర్జీ యీ విధంగా సందేశం యిచ్చారు

"మనకోసం మీరు ఎక్కడ ఉన్నప్పటికీ, వైమానికదళం 25 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటూ ఉంటారు గత 25 సంవత్సరాల కాలంలోను మన సమాజం సాధించిన పురోభివృద్ధిని గమనిస్తే, మాకు గర్వము, సంతృప్తి కలుగుతుంది మన క్రమశిక్షణ, సామర్థ్యం, ధైర్య సాహసాల ప్రమాణం, ఎలాంటి ఉన్నతి ప్రమాణాలుకల వైమానికదళానికూడా తీసికట్టు కాదు ఈ శాఖలో గోదరించే బాధ్యత, జాతీయతాభావం, మీ అందరి వ్యక్తిగతి, సమిష్టి కృషిపట్ల నిక్షేపించింది

దేశరక్షణ దృష్ట్యా, పోరాటంలో మన వైమానికుల కీర్తి పౌరుషాలను పెంపొందించి ఆ స్థాయిని కొనసాగించటంతోపాటు, క్రిందటిసంవత్సరం పరదేశాలలో కూడా వైమానిక దళాలు ఉపయోగించిన పద్ధతులను నిలబెట్టగలగడం ఆశ్చర్యకరమైన విషయం మీ అందరికీ తెలుసు

ఈ వైమానిక రజతోత్సవం రోజున మీ అందరికీ, యూనిఫార్మ్ దుస్తులలో ఉన్నా, లేకపోయినా, నా శుభాకాంక్షలను తెలుపుతున్నాను మన శాఖా ఉన్నత సంప్రదాయాలను యిదేవిధంగా కొనసాగించగలదని, మనదేశ కీర్తి ప్రతిష్ఠలను నిలబెట్టగలదని ఆశిస్తున్నాను

పర్వతాధిరోహకులకు ప్రత్యేక కవచం

లండన్, మార్చి 31: ఉత్తర భారతంలో పర్వతాధిరోహణకై వైమానికదళ పర్వతారోహణ శిక్షణ కేంద్రం ఏర్పాటు చేయడానికి ఇటీవల జరిగిన సంప్రదింపులలో ఈ విషయం తేలింది. ఈ కేంద్రం ఏర్పాటు ఖర్చు 25 వ వార్షికోత్సవం సందర్భంలో వైమానికదళం ఎయిర్ మార్షల్ యస్ ముఖర్జీ యీ విధంగా సందేశం యిచ్చారు

"మనకోసం మీరు ఎక్కడ ఉన్నప్పటికీ, వైమానికదళం 25 వ వార్షికోత్సవాన్ని జరుపుకుంటూ ఉంటారు గత 25 సంవత్సరాల కాలంలోను మన సమాజం సాధించిన పురోభివృద్ధిని గమనిస్తే, మాకు గర్వము, సంతృప్తి కలుగుతుంది మన క్రమశిక్షణ, సామర్థ్యం, ధైర్య సాహసాల ప్రమాణం, ఎలాంటి ఉన్నతి ప్రమాణాలుకల వైమానికదళానికూడా తీసికట్టు కాదు ఈ శాఖలో గోదరించే బాధ్యత, జాతీయతాభావం, మీ అందరి వ్యక్తిగతి, సమిష్టి కృషిపట్ల నిక్షేపించింది

దేశరక్షణ దృష్ట్యా, పోరాటంలో మన వైమానికుల కీర్తి పౌరుష్యాలను పెంపొందించి ఆ స్థాయిని కొనసాగించటంతోపాటు, క్రిందటిసంవత్సరం పరదేశాలలో కూడా వైమానిక దళాలు ఉపయోగించిన పద్ధతులను నిలబెట్టగలగడం ఆశ్చర్యకరమైన విషయం మీ అందరికీ తెలుసు

ఈ వైమానిక రజతోత్సవం రోజున మీ అందరికీ, యూనిఫార్మ్ దుస్తులలో ఉన్నా, లేకపోయినా, నా శుభాకాంక్షలను తెలుపుతున్నాను మన శాఖా ఉన్నత సంప్రదాయాలను యిదేవిధంగా కొనసాగించగలదని, మనదేశ కీర్తి ప్రతిష్ఠలను నిలబెట్టగలదని ఆశిస్తున్నాను

ఓస్లర్ కంపెనీ డైరెక్టర్లకు జరిమానా

కలకత్తా, మార్చి 31 కంపెనీల చట్టం క్రింద కలకత్తా ప్రధాన రాజధాని మాజిస్ట్రేటు ఇవ్వాళ ఓస్లర్ కంపెనీ డైరెక్టర్లు శ్రీ హరిదాస్ మంత్రా, మరో ముగురికి మొత్తంమీద రు 900 జరిమానా విధించారు.

మూడు నేరాలక్రింద వీరికి రెండు 225 జరిమానా, అది చెల్లించని ఎడల ప్రత్యేకమైన రూపంగా 2 నెలల ఒక వారం శిక్ష విధించారు.

ఆంధ్రకాంగ్రెస్ వ్యవహారాలు

ఢిల్లీనుంచి ముఖ్యమంత్రికి పిలుపు

('ఆంధ్రపత్రిక' ప్రతినిధి)

హైదరాబాదు, ఏప్రిల్ 1 ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు వ్యవహారాలూ, ఇటీవల జరిగిన రాజ్యసభ ఎన్నికల సంగతిని చర్చించేందుకు ఢిల్లీకి రావలసినదిగా ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డిని కాంగ్రెసు అధిష్ఠానవర్గం కోరిందని తెలిసింది. అయితే కాశ్మీరు ముఖ్యమంత్రి శ్రీ బక్షీ గులామ్ ఈ వారాంతంలో ఇక్కడికి వస్తున్నారుకనుక శ్రీ సంజీవరెడ్డి ఢిల్లీకి వెళ్లేదీ లేనిదీ ఇంకా తెలియదు

శ్రీశైలం ఉద్ధరణ

అందరూ తోడ్పడాలని ప్రముఖుల విజ్ఞప్తి

ఆత్మకూరు, మార్చి 28 శ్రీశైలంలో ఉగాది ఉత్సవాలు వైభవంగా నిర్వహించారు 20 తేదీన శ్రీ జగద్గురు పండితారాధ్య శివాచార్య మహాస్వాములవారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది శ్రీ వీరభద్రేంద్రశాస్త్రి ప్రసంగించారు. అధ్యక్షులు శ్రీశైలక్షేత్ర చరిత్ర, ప్రాముఖ్యం, వివరించారు శ్రీశైల ఆలయాల ఉద్ధరణకు ప్రతివారు తోడ్పడాలని కోరారు

21 రాత్రి పంచాంగశ్రవణం జరిగింది. సభకు శ్రీ శివాచార్య స్వాములవారు అధ్యక్షతవహించారు శ్రీ అలమప్రభుశాస్త్రి శ్రీశైలంలో తపస్సు చేసిన సిద్ధరామ శివయోగి, అక్కమహాదేవి, గారలగురించి ప్రసంగించారు శ్రీ చెన్నవీరశాస్త్రులు శ్రీశైలక్షేత్రోద్ధ

చౌకగా పాఠ్య పుస్తకాల సరఫరా

ఎగుమతి సుంకం మినహాయింపు

న్యూఢిల్లీ, మార్చి 31 చౌకగా పుస్తకాలను, పాఠ్యపుస్తకాలనుతయారు చేసే సందర్భంలో భారత ప్రభుత్వం ఇవ్వాళ రెండు ముఖ్య ప్రకటనలు చేశారు

చౌక ధర పుస్తకాలు, పాఠ్య పుస్తకాలకు కాకితీరా అచ్చు కాగితం విక్రయములపై సుంకం మినహాయింపు చేయరని వాణిజ్య పరిశ్రమలశాఖ ప్రకటించింది

ఆర్థికశాఖ ఏప్రియల్ 1 తేదీనుండి పత్రికలకు కాకి కాగితానికి ఇస్తున్న ఎక్సైజు సుంకం మినహాయింపు గ్రంథ ప్రచురణకు పాఠ్యగ్రంథ ముద్రణకు ఉపయోగించే కాగితానికి కూడా వర్తింపచేస్తున్నారు ఇందులకు పాఠ్య పుస్తకాలను చౌకగా విక్రయించే అవకాశం లభిస్తుందని ఆశిస్తున్నారు.

మాంగనీస్ అమ్మకం

అమెరికాలో సంప్రదింపులు

న్యూఢిల్లీ, మార్చి 31 గోధుమలు పప్పు యిచ్చేవిషయంగుర అమెరికాకు కాని మీద మాంగనీసును విక్రయించే విషయం ఆలోచనలో వుందని వాణిజ్య మంత్రి శ్రీ నిత్యానందకానుంగో ఇవ్వాళ లోక్ సభలో ఇలా పార్ చాదరీకి తెలియజేశారు ఈ ఏర్పాటు ఎప్పుడు పూర్తి అయ్యేది చెప్పటం కష్టమని అందువలన తేదీలలో నిర్ణయాలు చెప్పటం వ్యాపారానికి క్షేమంగాదని కూడా మంత్రి తెలియజేశారు

కావలెను

S S L C. ప్యాస్ లేక ఫెయిల్ విద్యార్థి, విద్యార్థినులకు, బోసల్ అండ్ సైన్స్ కెరిగ్రాఫిక్సులుగను, సిగ్నలర్లుగను, టైరిలెస్ ఆపరేటర్లుగను, మరియు అసిస్టెంట్ సేల్స్‌మెన్లుగను, పని చేయుటకు శిక్షణ యివ్వబడును శిక్షణ కాలము 8 నెలలు. వికరములకు 25న పైన పంపవలెను Principal,

Andhra Telegraph & Wireless Training College,
Potturivari thota, GUNTUR 1

ప్రకటన

బొబ్బిలి మునిసిపాలిటీకి చెందియున్న కొత్త బండ్లు, ఎద్దులు, బొబ్బిలి మునిసిపల్ స్పెషల్ ఆఫీసరుగారిచే వారి ఆఫీసులో తే 10-4-1958 దీ మధ్యాహ్నము Kell 4-0 ల నుండి పబ్లికు వేలములో అమ్మివేయబడును

గుంటి శేషేంద్రశర్మ,
మునిసిపల్ స్పెషల్ ఆఫీసరు
బొబ్బిలి, తే 26-3-58 వి

ప్రకటన

1958-59 సంలకు మునిసిపలు మార్కెటు, కసాయిలో దుకుణము పనులు చేసుకొను హక్కు దినం 10-4 58న తేదీ మధ్యాహ్నం 3-0 Kellలకు తెనాలి మునిసిపల్ ఆఫీసుపద్ద బహిరంగముగా వేలము చేయబడును వేలం పరతులు ఆఫీసునుండి తెలిసికొన వచ్చును

తెనాలి, 29 3 58. } కమీషనరు

టెండరు నోటీసు

శ్రీ వెంకటేశ్వరస్వామివారి దేవస్థానం ద్వారకా తిరుమల

పై దేవస్థానంలో దిగువ పేర్కొన బడిన కట్టడములకు సీలు వేయబడిన టెండర్లు తి 18-4-1958 తేదీ ఉదయం 8-0 Kellకి బరకు తీసుకొనబడును వివరములు దేవస్థానం ఆఫీసులో తెలుసుకొనవచ్చును;

వివరములు:

1. పుష్పవనం విద్యార్థుల మరమ్మతులు
2. శ్రీ మల్లేశ్వరస్వామివారి దేవాలయం మరమ్మతు
3. శేషఖండిత మెట్ల కట్టుట
4. శనివారపు మండపం మరమ్మతు
5. కొండమీదకు రోడ్డు వేయుట

నెక్కంటి సత్యనారాయణ,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, ద్వారకాతిరుమల
29-3 58

హైవేస్ డిపార్టుమెంటు

చిట్ టెండరు నోటీసు

ఈ క్రింద సూచించిన పనికి సీలు వేయబడిన టెండర్లు కాకినాడ డివిజనల్ యింజినీరు వారిచేత తి 15-4 58 మధ్యాహ్నం 3-0 Kellవరకు తీసికొనబడును టెండర్లు అదే రోజున గం. 3 15 లకు తెరువబడును.

1 మండపేట కాలువ మైలు 16/1 లో కూలబడరంబద్ద పంటెన కట్టుట.

టెండరు డాక్యుమెంట్లు తి 4-4-58 నుండి 14-4-1958 వరకు ఆఫీసు పని చేయు తినములందు, ఆఫీసు నుండి పి డబ్ల్యు కట్టి రు 10 16 కాగిన (పెట్టి బలాను) పొందవచ్చును.

టెండరుతో కట్టవలసిన ధరావతు ఆమోదస్థగోడౌన్ వారి డిపాజిట్ బోర్డు జనరల్ ఫండ్స్‌గోడ రు. 1,690/-లకట్టి, బలాను టెండరుతో జతపర్చవలెను

పని పూర్తిచేయుకాలం-1సం॥

కె నారాయణరావు,
డివిజనల్ ఇంజనీరు, హైవేసు, కాకినాడ

భారత పాకిస్తాన్ల మధ్య నిరాయుధీకరణ సాగదు

నిర్యుద్ధసందికి పాక్ విముఖతే కారణమని నెహ్రూ అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 31 భారత పాకిస్తానులమధ్య నిరాయుధీకరణకు ఎలాంటి ప్రతిపాదన చేసినప్పటికీ, అది జయప్రదంకాగల అవకాశంలేదని, విదేశాంగవ్యవహారాలపై, పార్లమెంటు సంప్రదింపులసంఘ రహస్య సమావేశంలో శ్రీ నెహ్రూ వ్యక్తంచేసినట్లు తెలుస్తున్నది

ఈ ఉభయదేశాల మధ్య నిర్యుద్ధ ప్రకటన జరగాలని భారతదేశం యిదివరలో అనేకమార్లు సూచించిన ప్రతిపాదనను పాకిస్తాన్ త్రోసిపుచ్చటమే తిను యీ అభిప్రాయానికి కారణమని ప్రధాని అన్నట్లు భావిస్తున్నారు

పరస్పర అనుమానం పై ఉభయదేశాల్లోను, నిరాయుధీకరణ జరగేటట్లు భారతదేశంకృషిచేయటంతుంచిదికాదా అని ఒక పత్యుడు అడిగిన ప్రశ్నకు సమాధానంగా శ్రీ నెహ్రూ పైవిధంగా చెప్పినట్లు తెలుస్తున్నది

లోగడ భారత దేశం సూచించిన నిర్యుద్ధ ప్రకటన యీ నిరాయుధీకరణకంటె సూటా ఎక్కువ నిష్పక్షపాతము, ఫలకారైన ప్రతిపాదన అనీ, దానికి పాకిస్తాన్ పఖరి ప్రోత్సాహకరంగాలేదని కాబట్టి యీ పరిస్థితుల్లో ఉభయదేశాల మధ్య నిరాయుధీకరణ ప్రస్తావన కి ఎలాంటి అవకాశంలేదని విరక్తాన్నట

ఇదికాక యింకా, కాశ్మీర్ పరిస్థితి, తూర్పు పాకిస్తాన్ నిర్వాసులకు పునరావాస సౌకర్యాలను కొనసాగించటం సింహళ భారతీయుల పౌరహక్కుల సూటా కూడా పరిష్కారం కావలసి వచ్చింది. 1954 నవంబరు, డిశంబర్లలోసూటా ఇటువంటి సంఘటనలు జరిగాయి

"ఇప్పుడు జరిగిన సంఘటనలు ఈ నెల 11న ప్రారంభమైనాయి సుర్మా నది దిబ్బల్లో కంటలు కోసుకుపోవడమని పాకిస్తానీలు, పైన్యాన్ని వెంట పెట్టుకువచ్చారు ఆ కోటలను భారత దేశం పరిహద్దు పైన్యం ఆధ్యంతరం చెప్పింది పాకిస్తానీలు కొల్పులు మొదలు పెట్టగా, మన పైన్యం ఆత్మరక్షణార్థం కొల్పులు మొదలు పెట్టక తప్పలేదు. మొదట ఇది రంగ్‌పూర్ సెక్టర్ పూటా ప్రాంతంలో ప్రారంభమై క్రమంగా, హరిపనర్, ధేంగా, మహిళాపన్, చార్ పుంజ్, లాటు, మదనపూర్ ప్రాంతాలకు సూటా వ్యాపించాయి ఈ మధ్య కూర్చి 31 న యుద్ధవిరమణ ఒప్పందం కుదిరినా, సంఘర్షణలు 27 దాకా సాగుతూనే వున్నాయి కాచార్ కరీంగంజ్ సెక్టర్లతో, ఈ పోరాటం జరుగుతున్నకొలదీ అధికారులు పంపిస్తూనే వున్నారు సంగతిపందర్భాలన్నింటిని గురించి సిక్టెట్ కరెస్పాండెంటు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగిస్తూనే వున్నారు అస్సాం ప్రభుత్వంసూడా, తూర్పు పాక్ ప్రభుత్వానికి అధికారులు పంపించింది. మన పైన్యాన్ని అవసరంగా కొల్పకపోవటం, ఆత్మరక్షణ కొరకు మాత్రమే కొల్పలకిందని ఉత్తర్వులుసూడా జారీ అయినాయి ఆ తర్వాత 27 న ఇంతో యుద్ధవిరమణ ఒప్పందం కుదిరింది. ఆ మధ్యాహ్నం కొల్పులు ఆగిపోయినాయి

షేక్ అబ్దుల్లా చర్యలకు నిరసన

షేక్ అబ్దుల్లా యిటీవల కార్యకలాపాలు, ప్రసంగాలపై వచ్చిన ప్రశ్నలకు జవాబుగా 1953 లో షేక్ అబ్దుల్లాను అరెస్టు చేసినప్పుడు, కాశ్మీర్ ప్రభుత్వాన్ని నిమగ్నంచినవ్యక్తులు యిప్పుడు ప్రభుత్వదర్శి సమర్థనియ మేనని ఇస్తున్నట్లు శ్రీ నెహ్రూ అన్నారు.

కాశ్మీర్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఢిల్లీలోని కొందరు వ్యక్తులు కొనసాగిస్తున్న దర్యలను, వారి పాపిత్యాన్ని ప్రధాని ఖండించారని అనుకుంటున్నారు.

శ్రీ లంక బారతీయుల సమస్య

భారత, శ్రీలంక, సమస్యల పై, శ్రీలంక ప్రధాని శ్రీ బండారనాయకే, చేసిన ప్రసంగాలు భారతదేశంలోను, సింహళంలోను ఆశాజనకంగా ఉన్నాయనీ, యీ సమస్యలు పరస్పర అనుమానంతో పరిష్కారం అవుతాయనీ ఆశిస్తున్నామన్నారు

తూర్పు పాకిస్తాన్ నిర్వాసుల విషయంలో ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ, ప్రభుత్వవిధానం ఆశించిన ఫలితాలను యిస్తున్నదన్నారు తూర్పు పాకిస్తాన్‌నుంచి నిర్వాసులు తండోపతండాలుగా రావటం తగ్గిందంటూ, యిప్పుడు వందల సంఖ్యలో మాత్రమే వస్తున్నారని ప్రధాని తెలిపారు.

ఈ సంఘం మళ్లీ ఏప్రిల్ 10 న సమావేశం అవుతుందనీ, అప్పటికి కాశ్మీర్‌పై గ్రామం నివేదికసూటా బట్టి అవుతుందనీ భావిస్తున్నారు

సరిహద్దుల్లో సంఘర్షణ

శ్రీమతి మీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 31: పాకిస్తాన్ ఆయుధాలను కుళుపిస్తున్నదని, సైనిక బలప్రదర్శనం చేస్తున్నదని భారతదేశం తన హక్కులను కాపులకోరు అని శ్రీమతి లక్ష్మీమీనన్ నేడులోక్ సభలో ఒక ప్రకటన చేశారు ఈ ప్రకటనను శ్రీమతి మీనన్ ప్రధానమంత్రి తరపున చేశారు

నీలెట్ - కాచార్ పరిహద్దుల్లో జరుగుతున్న సంఘర్షణను గూర్చి బహుమంది సభ్యులు ప్రశ్నించగా, ఈ ప్రకటన జరిగింది

పరిహద్దులు సరిగా నిర్ణయం కానంతకాలం ఇటువంటి సంఘర్షణలు జరక్కతప్పదని సూటా శ్రీమతి మీనన్ ఈ ప్రకటనలో స్పష్టం చేశారు. కాని భారతదేశం, పాకిస్తాన్‌లమధ్య సంబంధాలను హాడుచేసే పనిని చేస్తే భారత ప్రభుత్వం చెయ్యదనిసూటా చెప్పారు

శ్రీమతి మీనన్ ఈ ప్రకటనను చదువుతూ వుండగా, సభలో ప్రధానమంత్రి సూటా వున్నారు.

శ్రీమతి మీనన్ తూలా అన్నారు. నీలెట్ - కాచార్ ప్రాంతంలో భారతదేశం, పాకిస్తాన్ పరిహద్దులు సుర్మానది ఎడమ ఒడ్డు వెంట 18 మైళ్ల పొడుగున వున్నాయి. కాడ్లిఫ్ అవార్డు ప్రకారం ఇది ఏర్పాటైంది. దేశం విభజన జరిగిన దిగ్గరనుంచి ఈ నది పూర్తిగా మన లోపలనే వుంది. 1950 లో అస్సాంలో పరిస్థితులు జరుగుతూ వుండగా, పాకిస్తాన్ ఈ పరిహద్దులను గూర్చిన తగాదాలనుకానీ, నదిమధ్యగా పరిహద్దులు నిర్ణయం కావాలని పేచీ పెట్టింది అతిక్రాంతి ఉత్తర ప్రత్యుత్తరాలు చాలా జరిగాయి 1956 మార్చి 8 న భారత ప్రభుత్వం చివరి పుత్తరం బ్రాసింది. దానికి ఇంతవరకు పాకిస్తాన్ జవాబు ఇవ్వలేదు ఆ మార్చి 9 తేదీన పాకిస్తాన్ ప్రభుత్వం ఈ పరిహద్దులు రాడ్ క్లిఫ్ అవార్డు ప్రకారం సుర్మానది ఎడమ తీరంలో వున్నాయని స్పష్టంగా తేల్చివేసింది

"కొన్ని సందర్భాలలో పాకిస్తానీలు, ఈ నది పడమటితీరంమీద మన అధికారాన్ని తిరస్కరిస్తూవస్తున్నారు కొన్ని సందర్భాలలో వీరికి అధికారుల ప్రోత్సాహం సూటా వుంది నదిలో వున్న దిబ్బలలోను, నది పడమటుకి ఒడ్డులోను వ్యవసాయం చెయ్యి నాని ప్రయత్నాలు సాగాయి భారత్ అధికారులు పాకిస్తానీల యీ చర్యలను గురించి ప్రతిసందర్భంలో అధికారులు పంపిస్తూ వచ్చారు అవసరమైనప్పుడు ఆత్మరక్షణకోసం కొల్పులు సూటా జరిగింపవలసి వచ్చింది. 1954 నవంబరు, డిశంబర్లలోసూటా ఇటువంటి సంఘటనలు జరిగాయి

"ఇప్పుడు జరిగిన సంఘటనలు ఈ నెల 11న ప్రారంభమైనాయి సుర్మానది దిబ్బల్లో కంటలు కోసుకుపోవడమని పాకిస్తానీలు, సైన్యాన్ని వెంట పెట్టుకువచ్చారు ఆ కోటలను భారత దేశం పరిహద్దు సైన్యం ఆధ్యంతరం చెప్పింది పాకిస్తానీలు కొల్పులు మొదలు పెట్టగా, మన సైన్యం ఆత్మరక్షణార్థం కొల్పులు మొదలు పెట్టకతప్పలేదు. మొదట ఇది రంగ్‌పూర్ సెక్టర్ పూటా ప్రాంతంలో ప్రారంభమై క్రమంగా, హరిపనర్, ధేంగా, మహిళాపన్, చార్ పుంజ్, లాటు, మదనపూర్ ప్రాంతాలకు సూటా వ్యాపించాయి ఈ మధ్య కూర్చి 31 న యుద్ధవిరమణ ఒప్పందం కుదిరినా, సంఘర్షణలు 27 దాకా సాగుతూనే వున్నాయి కాచార్ కరీంగంజ్ సెక్టర్లతో, ఈ పోరాటం జరుగుతున్నకొలదీ అధికారులు పంపిస్తూనే వున్నారు సంగతిపందర్భాలన్నింటిని గురించి సిక్టెట్ కరెస్పాండెంటు ఉత్తర ప్రత్యుత్తరాలు జరిగిస్తూనే వున్నారు అస్సాం ప్రభుత్వంసూడా, తూర్పు పాక్ ప్రభుత్వానికి అధికారులు పంపించింది. మన సైన్యాన్ని అవసరంగా కొల్పకపోవటం, ఆత్మరక్షణ కొరకు మాత్రమే కొల్పలకిందని ఉత్తర్వులుసూటా జారీ అయినాయి ఆ తర్వాత 27 న ఇంతో యుద్ధవిరమణ ఒప్పందం కుదిరింది. ఆ మధ్యాహ్నం కొల్పులు ఆగిపోయినాయి

మహాత్మాగాంధీ సమాధి నిర్మాణం

శ్రీ చాందా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 31 ప్రస్తుతం తయారవుతున్న సమాధి నిర్మాణ ప్రణాళికలు, మొదలయినవి పూర్తికాగానే మహాత్మాగాంధీ సమాధినిర్మాణ కార్యక్రమం ప్రారంభింపబడగలదని భారత ప్రభుత్వం పార్లమెంటులో ఉప మంత్రి శ్రీ అవిల్ కే చాందా ఈ వేళ లోక్ సభలో శ్రీ ఫిరోజ్‌ఖాన్ అడిగిన ప్రశ్నకు సమాధానం ఇస్తూ అన్నారు

"ఈ సందర్భంలో ఆయన ఇంకా ఇలాగ అన్నారు

"శిల్పుల నివేదికలతో పాటు సమాధి నిర్మాణ ప్రణాళికలు పంపిందడానికి సుమారు 6 నెలలు పట్టవచ్చును సమాధి నిర్మాణపథకం సామాన్యంగా అంగీకరించడం జరిగింది నివేదికలు చేరకగానే సమాధి నిర్మాణానికి ఎంత ఖర్చవుతుందో చెప్పడం సాధ్యపడదు. కాని ఇందుమీదుగా 70 లక్షల రూపాయల ఖర్చు కావచ్చును నిర్మాణం పూర్తి అయ్యే సరికి సంవత్సరకాలం పట్టవచ్చును"

కాశ్మీర్‌లో వసంతోత్సవం

శ్రీనగర్, మార్చి 31 కాశ్మీర్ పక్షేలంలో ఇతర ప్రాంతాలకు ముఖ్యమైన సాంస్కృతిక సంబంధాలభివృద్ధి పొందడానికి, యాత్రికులకు విశేష కార్యక్రమాలేర్పాటుచెయ్యడానికి, ఈ సంవత్సరం కాశ్మీర్ ప్రభుత్వం 15 రోజుల పాటు వసంతోత్సవం ఏర్పాటు చేస్తున్నారు.

కాశ్మీర్ ప్రధాని శ్రీ బక్షీ గులాం మహమ్మద్ అధ్యక్షతలో కాశ్మీర్ ప్రభుత్వం ఈ విషయంలో 87 గురు సభ్యులుగల ఒక సంఘం ఏర్పాటు చేశారు

ఈ ఉత్సవాలలో భారతీయ చిత్ర, చిత్రకళా ప్రదర్శనశాల, కృత్యప్రదర్శనాలు మొదలయినవి ఏర్పాటుచేస్తారు

మైసూరు ఎగువ సభ ఎన్నికలు

కాంగ్రెసుకు అఖండ విజయం

బెంగుళూరు, మార్చి 8 శాసనసభ నియోజకవర్గంనుండి మైసూరు ఎగువ సభకు జరిగిన ఉపఎన్నికలలో అన్ని స్థానాలు కాంగ్రెసు సభ్యులకి లభించాయి

మొత్తం 7 స్థానాలలో 6 స్థానాలకు కాంగ్రెసు పక్షం పోటీచేసింది మిగిలిన ఒక స్థానం ప్రజాసోషలిస్టు గెల్చుకుంది ఇవ్వాళ ఎన్నికైనవారిలో నలుగురు మాజీవారే

అఖిలభారత వెనుకబడిన తరగతుల మహాసభలు

హైదరాబాదు, మార్చి 31 అఖిలభారత వెనుకబడిన తరగతుల సమాఖ్య, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంఘం సహకారంతో వచ్చే నెల(ఏప్రిల్) 14 వ తేదీనుంచీ 20 వ తేదీవరకు ఇక్కడ జరుగుతాయి

ఈ సందర్భంలో సెమినార్లు తరగతుల, సెమినార్లు కార్యక్రమాల కార్యక్రమాల సంయుక్త మహాసభ, యువజన మహాసభ, మహిళల మహాసభలూకూడా జరుగుతాయి. పటిరిపరిశ్రమల ప్రదర్శన, చేతిపనుల ప్రదర్శన ఏర్పాటుకూడా

అఖిల భారత వెనుకబడిన తరగతుల మహాసభను రైల్వేమంత్రి శ్రీ జగజీవన్ రామ్, మహిళల మహాసభను జేకేయాంగ శాఖ ఉపమంత్రిణి శ్రీమతి విజయలక్ష్మి ఆల్వా, సెమినార్లు తరగతుల, సెమినార్లు జాతుల మహాసభను జేకేయాంగ వ్యవహారాల మంత్రి శ్రీ బి. ఎన్ దాతార్ ప్రారంభిస్తారు ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల మహాసభను ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి, వెనుకబడిన తరగతుల యువజన మహాసభను పార్లమెంటు సభ్యుడు శ్రీ కాదారి బ్రహ్మప్రకాశ్ ప్రారంభిస్తారు.

కళలు అభివృద్ధిచేసే పని అనధికారులకే వదలాలి

అకాదమీలు స్వతంత్ర సంస్థలు కావాలని అంచనాల సంఘ సూచన

న్యూఢిల్లీ, మార్చి 31 నృత్య నాటక సంగీత కళల అభివృద్ధి వ్యవహారం అంతా పూర్తిగా అనధికార సంస్థలకే విడిచిపెట్టాలని లోకసభ అంచనాల సంఘం సూచించారు.

సంగీత నాటక అకాదమీ, సాహిత్య అకాదమీ, లలితకళా అకాదమీ భారత సాంస్కృతిక సంబంధాల సంఘాలపై అయిదవ నివేదిక అంచనాల సంఘం అధ్యక్షుడు శ్రీ బల్వంత్ రాయ్ మెహతా సోమవారం లోకసభకు సమర్పించారు

వారి ప్రతుల ప్రకటన, సాంస్కృతిక సంస్థలకు ధనసహాయము విదేశీ రాష్ట్రాలలోనికి భారత సాహిత్య గ్రంథాల అనువాదము, మొదలయిన విద్యాకళా నిర్వహించే సాంస్కృతిక కార్యకలాపాలు కూడా అంచనాల సంఘం తమ నివేదికలో సమీక్షించారు.

అకాదమీలు

అకాదమీలను స్వతంత్రసంస్థలుగా రూపొందించాలనీ, ఈ సంస్థలు బాగా పనిచెయ్యాలంటే ఇది చాలా అవసరమనీ, త్వరలోనే సంగీత నాటక అకాదమీని రద్దుచేసి చెయ్యడం చాలా అవసరమని ఈనివేదికలో సూచించారు.

అకాదమీల కార్యాలయాలూ వ్యాపారాలను ఎన్నుకొనడానికి కొన్ని ఏర్పాట్లు చెయ్యడం చాలా అవసరమనీ, దీని కోసం అధికారులతోను అనధికారులతోను ఉద్యోగుల ఎన్నిక సంఘాలు ఏర్పాటు చేయాలనీ ఈ నివేదికలో సూచించారు. విద్యాసంబంధమైన విషయాలలో సంగీత నాటక విషయాలలో బహుమతి విద్యార్థులకి ఉద్యోగులను ఎన్నుకొనే సంఘాలలో 8 జాతీయ అకాదమీలకు ప్రాతినిధ్యం కల్పించాలని కూడా ఈ నివేదికలో సూచించారు లోకసభనుంచి ఇద్దరు చొప్పున, రాజ్యసభనుంచి ఒక్కరు చొప్పున అకాదమీలలో పార్లమెంటు ప్రతినిధులు ఉండాలని కూడా ఈ నివేదికలో సూచించారు.

అకాదమీ కేంద్రాలు ఢిల్లీలోనే ఉండక్కర్లేదు

ద్వితీయ పంచవర్ష ప్రణాళికాలంలో ఏర్పడిన పబ్బు ఇబ్బంది వల్లనూ అకాదమీలపై 2½ లక్షల ఖర్చుపెట్టి ప్రత్యేక భవనం నిర్మించే విషయం ప్రస్తుతానికి నిలిపి వెయ్యాలనీ, అకాదమీ కేంద్రాలను ఢిల్లీలోనే ఉండవలసిన అవసరమేమీ లేదనీ, తగిన కనతి దొరికిన చోటికి వీటిని మార్చవచ్చునని కూడా ఈ నివేదికలో సూచించారు.

ప్రముఖసంగీతనాటక అకాదమీలు లేని రాష్ట్రాలలో ఈ సంస్థలు ఏర్పాటు చెయ్యాలని సంగీత నాటక అకాదమీ కోరాలని కూడా ఈ నివేదికలో ఇంకా సూచన చేశారు

ప్రస్తుతం ఏడు రాష్ట్రాలలో సంగీత నాటక అకాదమీ లున్నాయి

ప్రకటన భారత ప్రభుత్వ విద్యాశాఖ ఆధ్వర్యంలో భారతీయ భాషల అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని ఈ విషయం సాహిత్య అకాదమీకి అప్పగించడం గురించిన కూడా ఈ నివేదికలో సూచించారు. విదేశాలకు వెళ్లే కాయకార సంఘాలను ఎన్నుకొనడానికి కేంద్ర ప్రభుత్వ శాఖల ప్రతినిధులతోను, కొందరు అనధికారుల తోను ఒక ప్రత్యేక సంఘం ఏర్పాటు చెయ్యాలని భారతప్రధాని శ్రీ నెహ్రూ చెప్పిన మాటను వెంటనే అమలులో పెట్టాలని కూడా ఈ నివేదికలో సూచించారు.

పరిశ్రమలకు ఎక్కువగా ముడిపదార్థాల దిగుమతి

వచ్చే 6 నెలలకుమరో రు10 కోట్లు విదేశీ ద్రవ్యం కేటాయింపు

న్యూఢిల్లీ, మార్చి 31 ఈ సంవత్సరం ఏప్రిల్, సెప్టెంబర్ మాసాలమధ్య, వస్త్రపరిశ్రమకు కావలసిన రసాయనిక ద్రవ్యాలు, యంత్రసామగ్రి, టేడక్ రోలర్ బేరింగుల పనిముట్లు, యంత్రాలు మొదలైనవాటికి అవసరమైన విడిభాగాల దిగుమతి కోటాలను ప్రభుత్వం హెచ్చించింది.

దిగుమతుల విషయంలో ప్రభుత్వము అనుసరించే విధానము యీ విధముగా ఉన్నది

ఛాయాచిత్రాలకు కావలసిన కాగితాలు, ఫిల్మ్‌లు, మొదలయిన కొన్ని రకాల నిత్యవాడక వస్తువుల కోటాలను కూడా హెచ్చించారు అయితే చేపల పట్టు, పాలపొడిలాంటి నిత్య వాడక వస్తువుల కోటాలను తగ్గించడం జరిగింది

సూడియో దీపాలు, ఎండు కొబ్బరి లాంటి కొన్ని వస్తువుల విషయములో కోటాలను ఉపసంహరించటం గాని, లేదా బాగా తగ్గించటం గానీ జరిగింది అయితే పప్పుల స్థానాలు చెబ్బరినకుండా వీటిని ఉపయోగించే బారిక్‌మాత్రం ఈ వస్తువులను దిగుమతి చేసుకోటానికి అనుమతి పత్రాలను మంజూరు చేస్తారు

భారీ యంత్ర సామగ్రి విషయంలో ఇప్పుడు మామూలుగా అనుసరిస్తున్న కఠిన విధానాన్నే అనుసరించటం జరుగుతుంది

పరిశ్రమకు కావలసిన ముడి పదార్థాలను తెప్పించటానికి విదేశీ ద్రవ్యాన్ని కొంత అధికంగా కేటాయించారు

విదేశీ ద్రవ్యాన్ని పరిమితపరచ వలసిన ఆవశ్యకత యింకా అట్లాగే ఉందనీ, అయితే ప్రస్తుత యిబ్బంది పరిస్థితులలో యీ కొరతను అధిగమించేందుకు కృషి జరుగుతున్నదనీ, కేంద్రవాణిజ్య పరిశ్రమలశాఖ ప్రకటించింది.

పూర్వం నుంచి వ్యాపారం చేస్తున్నవారికి వీక్లిసెట్టెంబర్ మధ్య, యీదిగుమతి వస్తువుల కోటాలను హెచ్చించారు. ఇనుము లేక ఉక్కు తీగలతో చేసినక్రాస్బు లేక పురి, టేబుల్ ఇంజనవిభాగాలు, అచ్చుపని కాగితము (బోస్టరు, పీరియా, యింకా అన్ని రకాల పూతపూసిన కాగితాలుమినహా) గృహాల్లో ఉపయోగించే రిఫ్రిజిరేటర్లు, మినహా టైప్ రైటర్ యంత్రాల భాగాలు, కొన్ని మోటారు బండి భాగాలు, అచ్చు పనులకు, తేలికపాటి మీద అచ్చువేతీసి, కాగితాల మీద ముద్రించటానికి కావలసిన పదార్థాలు, (లిథో (గ్రాఫిక్) శస్త్రచికిత్సకు ఉపయోగించే పనిముట్లు.

ఈ క్రింది వస్తువుల విషయంలో వాటిని ఉపయోగించేవారి దరఖాస్తులను మాత్రమే పరిశీలిస్తారు.

ఫ్రెంచ్ క్రోమ్, స్టెయిన్‌లెస్ స్టీల్ పెట్టులుగోటాలు స్టెయిన్‌లెస్ స్టీల్ వైర్ నెటింగ్, జర్మన్ సిల్వర్ (నికెల్ సిల్వర్ తో సహా), విద్యుత్ శక్తి, పాత్రలు, పనిముట్లు, సాధనాలు, విడిభాగాలు, వాటి భాగాలు

కోటా తగ్గించిన వస్తువులు

ఈ క్రింది వస్తువుల కోటాలను తగించటంగానీ, నిషేధించటంగానీ జరిగింది

ఫ్రెంచ్ క్రోమ్, కాగితపు కత్తులు (కర్రలుగా పొగగొట్టిన కడితరమైనవి) ఇత్తడి, కంచు, యింకా యిట్లాంటి మిశ్రమలోహాలు, జర్మన్ సిల్వరు, అబ్యామినియమ్ పుట్లు, రేకులు, ముక్కలు, ముక్కరూపములో ఉన్న అల్యామినియమ్, గర్భనిరోధక పరికరాలు, పోర్టు రెండ్ సిమెంటు (తెల్లది మినహా), నూలు దారము (పట్టుదూరము కాకుండా), నిర్మాణాలకు, ఇంజనీరింగ్ పనులకు అవసరమైన వస్తువులు, గ్రి, కొయ్య, కలప.

ఈ క్రింది వస్తువులకు కోటాలను తగ్గించటం జరిగింది

పొత్త ఇనుము పెపర్ పైపులు (ఇప్పటున్న 25 శాతాన్ని 15 శాతానికి తగించారు) పూకాట్టిన ఇనుప పెపు ఫిట్టింగులు (35 శాతంనుంచి 12½ శాతం); ఇత్తడి, కంచు, యింకా యిలాంటి మిశ్రమ లోహాల పైపు, ఫిట్టింగులు, భాగాలు, రేకులు మొదలైనవి (30 శాతం నుంచి 15 శాతం); కోల్ టేరింగులు మొదలైనవి (75 శాతంనుంచి 50 శాతం మూలాలని మెత్తికవి), హార్డ్‌వేర్, పిడి దీపాల ఫిటింగులు, ఫ్లడ్ లైట్లు మొదలైనవి (10 శాతంనుంచి 5 శాతం), టేబుల్ విడిసామగ్రి (40 శాతంనుంచి 30శాతం), రబ్బరుచుట్టినరాగితీగెబుట్లు (30 శాతంనుంచి 20 శాతం) చేపలు, ఉప్పుని ఉప్పులో వేయునివి, ఎండునవి, చేపపొటు, (20 శాతంనుంచి 15 శాతం పాకిస్తాన్‌నుంచి మాత్రమే) 15 శాతం మీగడకు తక్కువలేకుండా ఉండే పాలపొడి, (పసిపిల్లల పోషణకు) 25 శాతంనుంచి 15 శాతం)

వచ్చే ఆరుమాసాల్లోను దిగుమతుల విషయంలో, ప్రభుత్వం అనుసరించదలచిన విధానం కొంత కఠినంగానే ఉంది. విదేశీ ద్రవ్యాన్ని పరిమితపరచే ఉద్దేశ్యంతో రుణనిర్ణయం జరిగింది ప్రస్తుతి అనుమతి పత్రాలను మంజూరు చేయటం ఆరంభించిన తేదీ కాటికి రు852కోట్లుఉన్న విదేశీద్రవ్యం, మార్చి 21 వ రు 274 కోట్లుమాత్రమే ఉంది అయినప్పటికీ పరిశ్రమలకు అవసరమైన ముడిపదార్థాల దిగుమతి విషయంలో మాత్రం కొంతమేరకు ఔదార్యాన్ని ప్రదర్శించింది.

ఈ సూత్రపు విధానాన్ని వివరిస్తూ, ఆర్థికశాఖ, మార్చి, మధ్యకాలంలో ఈ ముడిపదార్థాల దిగుమతికి కేటాయించిన డాలర్లు, వచ్చే ఆరుమాసాల్లోను సుమారు 10 కోట్లు విదేశీద్రవ్యాన్ని కేటాయించవచ్చునని ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

అన్ని పరిశ్రమలలోను అత్యధికంగా ఉత్పత్తిని నిర్వహించటానికి యీ మొత్తం సరిపోదు అయినప్పటికీ, గత అర్థసంవత్సరంలో కంటె యీ అర్థసంవత్సరంలో కొన్ని అత్యావశ్యకమైన పరిశ్రమలకు ఎక్కువ విలువగల అనుమతి పత్రాలను మంజూరు చేయటానికి అవకాశం ఉండవచ్చునని యీ ప్రకటన తెలిపింది.

రేజర్ బ్లేడ్ల దిగుమతిపై నిషేధం సడలించరు

రేజర్ బ్లేడ్ దిగుమతిపై యిప్పుడున్న నిషేధాన్ని వచ్చే ఆరుమాసాల్లోసూటా కొనసాగిస్తారని ప్రభుత్వ ప్రతినిధి అన్నారు

న్యూస్ ప్రింట్ దిగుమతి విషయంలో, తన విధానాన్నే అనుసరించటం జరుగుతుందన్నారు ఒకవేళ ప్రతికల అమ్మకం పెరిగి న్యూస్ ప్రింట్ అవసరం కొనసాగితే, అప్పుడు 1957 జాబితా అంకెలను దాటి కోటాలను పెంచటానికి సిద్ధంగా ఉన్నామని వివరించారు.

భారత దిగుమతిదార్ల సంఘం అధ్యక్షుని వ్యాఖ్య

బొంబాయి, మార్చి 31: భారత దిగుమతి వ్యాపారుల సంఘం అధ్యక్షుడు శ్రీ యస్ యస్ పా చెప్పారు. అయితే, ప్రభుత్వం పరిమైన పంథాను త్రొక్కిందన్నారు.

ఇప్పుడున్న పరుగు చాలా కాలం వినియోగమైందనీ, ముడి పదార్థాలు, అవసరమైన విడిభాగాలు లభించకపోతే అసలు పరిశ్రమలు దెబ్బ తింటాయనీ వీరు స్పష్టం చేశారు.

బెంగాల్ శాసన సభలో అల్లరి

సభ వాయిదావేసి సభాపతి నిష్క్రమణ

కలకత్తా, మార్చి 31 మూడురోజుల నుండి అల్లరి, గందరగోళంతో జరుగుతున్న శాసనసభా సమావేశాన్ని ఇవ్వాళ సమావేశం ప్రారంభమైన అరగంటలో నిరవధికంగా వా

శ్రేష్ఠమైన దా
ప్రెస్టోన్' టపాసులు
(అనకాపల్లి)

ప్రత్యేకమానములపేళ్లకొరకు మధ్యమానములు అతాలగర్భ ప్రావధియము పీరపమడక తర్వాత మానములు పీరపచూపుల రక్షణీయము పీల్లనుంచి గర్భిణి స్త్రీలను రక్షించుచు, సుఖప్రసవమునకు అనుకూలించును అన్నిమందుల షాపులలో దొరకును

ఓషధి ఫార్మస్యుటికల్స్.
గుడివాడ ఆంధ్ర పికింద్రాబాద్.

వేలంనోటీసు

శ్రీ వెంకటేశ్వరస్వామివారిదేవస్థానం ద్వారకా తిరుమ

పై దేవస్థానం తాలూకా యీ క్రింద ఉదహరించిన యింజను వగైరా, దేవస్థానములో ది 14-4-58 వ తేదీన బహిరంగ వేలము చేయబడును వివరములు దేవస్థానం ఆఫీసులో తెలుసుకొనవచ్చును

1. ఎలక్ట్రిక్ ఆయిలు యింజనులు-2 స్పేరు పార్టులు వగైరా
2. బండి ఎడ్లు-1 జత
3. బండి చక్రములు-1 జత
4. ఆవు దూడలు-3

వెంకంటి సత్యనారాయణ,
ఎగ్జిక్యుటివ్ ఆఫీసరు, ద్వారకా తిరుమల

తేళాలి డివిజన్లు మున్సిబుకోర్టులో
ఓ. పి. 10/58

పిటీషనర్లు: (1) ఐర్లెడ్డి శివరామకోటేశ్వరరావు, (2) యీ రామకోటేశ్వరరావు, (3) యీ జయరామకోటేశ్వరరావు, (4) యీ శ్రీరామకోటేశ్వరరావు, (5) యీ పెదపాలెం రాజ్యలక్ష్మి (6) యీ చిలపాలెం రాజ్యలక్ష్మి 2 to 6 మైనర్లు అయినందున వారి రక్షకుడగు పిటీషనరు, (7) ఐర్లెడ్డి వెంకటసుబ్బమ్మ రెస్పాండెంట్లు: (1) పోలకం బసవమ్మ (2) పనయం లీలావతి.

యీ నెంబరులో పిటీషనర్లు తరఫున చేటు ఐర్లెడ్డి యీ జాతి జాయదు గారికి హిందూస్తాన్ హెరాల్డు లీమిటెడ్‌లో వున్న 50 షేర్లు మొత్తమున్నూ, రేడియో అండ్ యులక్ట్రికల్ లిమిటెడ్‌లో వున్న 50 షేర్లు మొత్తమున్నూ, డిటోలో వున్న 25 షేర్లు మొత్తమున్నూ తి ప్రిమియర్ ఆటోమొబిల్స్ లిమిటెడ్ బాంబేలో వున్న 5 షేర్లు మొత్తమున్నూ రాబట్టు కొనుటకు వక్కనను పర్టిషేటు యిప్పించవలసినదిగా పిటీషను దాఖలు చేయగా ది 14-4-1958 వ తేదీన వాయిదా వేశారు గనుక పదిరు తేదీ పగలు 10 గంటలకు ఆక్షేపణలున్నవారు పై కోర్టులో తెలియపర్చుకోవాలి.

పాలడుగు శేషారామయ్య చౌదరి,
పిటీషనర్ల అడ్వకేటు.

దక్షిణ రైల్వే

క్లెయిము చేయని ఆస్తుల వేలం

1958 జూలై 1వ తేదీనుండి 8 సంవత్సరాల కాలము దక్షిణరైల్వే లగేజ్ ప్రాపర్టీ ఆఫీసునందు యెవరు క్లెయిము చేయక నిల్వయున్న ఆస్తులను అప్పుడప్పుడు వేలము చేయ కాంట్రాక్టరునకు అనుభవజ్ఞులైన అక్షర్లనుండి వేలంపాట పిలువబడుచున్నవి

చీఫ్ కమర్షియల్ మేనేజరు, దక్షిణరైల్వే, మద్రాసు-8 వారి ఆఫీసు నుండి నెలకు 1 టికి రు. 10-0-0 (రూపాయలు పది మాత్రం) చెలించి, కొనదలచునట్లు పెండరు ఫారములు జతపరుచుకొనుడి.

8 ప్రతి పెండరు వెంట రు 500 (అయిదు వందల రూపాయలు) బయానా కింద మొత్తం క్రింద పైజాబ్జెక్టయిల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అకౌంట్సు ఆఫీసు, దక్షిణరైల్వే, మద్రాసు-8 వారికి యీ క్రింద తెలిపిన విధములో యేదో ఒకే విధముగా 15-4-58 తేదీన మధ్యాహ్నం 12 గంటలకు మించకుండా చెల్లించవలెను.

1. మద్రాసు, పాత్కు బాస్, రైల్వే అడ్మినిస్ట్రేషన్ క్యాష్ ఆఫీసులో రొకముగా చెల్లించుట
2. మనియార్డరు ద్వారా.
3. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, లేక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెడ్ ఆఫీసులోగాని బ్రాంచీలలోను రొకముగా డిపాజిటుచేసి పొందినరశీదు.

4. ప్రతి పెండరు వెంట యీ క్రింది భద్రతా సర్టిఫికేటు జతపర్చి పంపవలెను

(ఎ) పైన తెలిపిన విధములో యేదో విధముగా చెలించి పొందిన రశీదు

(బి) ఇన్‌కంటాక్సు చెల్లించిపొందిన భద్రతా సర్టిఫికేటు

5. పెండర్లు పిలువేసిన కవర్లలో పంపవలెను. పదరు కవర్ల మీద "దక్షిణ రైల్వే, లగేజ్ ప్రాపర్టీ ఆఫీసు వద్ద క్లెయిము చేయక, నిల్వవున్న ఆస్తుల వేలము" అని వ్రాసి చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు, దక్షిణ రైల్వే, మద్రాసు-8 వారికి పంపవలెను క్రింది పంక్తిలో తాము పెండరు దాఖలు చేసికొనుటకు ఆఖరు తేదీ 1958 యేప్రిలు 21 వ తేదీ మ॥ 8 గంటలు. గడువు దాటిన తర్వాత చేరిన పెండర్లు, బయానా రశీదు, లేక ఇన్‌కంటాక్సు చెల్లించిన రశీదులు జత పర్చని పెండర్లు ఆలోచింపబడవు.

6. చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు యే కారణములు తెలుపక యే పెండరును లేక అన్ని పెండర్లనుగాని నిరాకరించు అధికారము రిజర్వుచేసికొనియున్నారు మరియు తక్కువ పెండరును అంగీకరించు బాధ్యతకూడా వహింపరు.

చీఫ్ కమర్షియల్ సూపరింటెండెంటు.
(కమర్షియల్ బ్రాంచి)
మద్రాసు-8. 28-3-58.

ఆహారధాన్యాలపై అమ్మకం పన్ను ఇప్పుడు తొలగించే వీల్లేదు

ఆర్థికస్థితి బాగుపడినతరువాత పరిశీలించవచ్చని ఆర్థికమంత్రి విజ్ఞప్తి

హైదరాబాదు, మార్చి 31: ఆహారధాన్యాలపై అమ్మకం పన్నును మినహాయించడానికి ప్రభుత్వ ఆర్థికస్థితి ఇప్పుడు అనుకూలంగా లేదని, రాష్ట్ర ఆర్థికస్థితి బాగుపడిన తరువాతనే ఈ సంగతి ఆలోచించాలనీ 1958-59 బడ్జెట్ ధన వినియోగబిల్లు (అప్రోప్రియేషన్) పై చర్చకు సమాధానంగా శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ బెజవాడ గోపాలరెడ్డి ఇవాళ అన్నారు.

ఆహారధాన్యాలపై అమ్మకంపన్నును తొలగిస్తే ప్రభుత్వ ఆదాయంలో రు 160 లక్షలు తగ్గుతుందన్నారు.

1958-59 బడ్జెట్ వినియోగ (అప్రోప్రియేషన్) బిల్లునూ, ఆదనపు పద్దుల ధనవినియోగబిల్లును శాసనసభ ఇవాళ ఆమోదించింది. ఆ తరువాత కాలనిర్ణయం లేకుండా శాసనసభ సమావేశం వాయిదాపడింది.

రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ కారణంగా గత రెండు సంవత్సరాలలోనూ బడ్జెట్‌లో లోటుబడ్జెటు ఏర్పడింది. ఇప్పుడు పరిస్థితి మారిందని, ఆర్థికమంత్రి శ్రీ గోపాలరెడ్డి వివరించారు. ఇంకా ఇంకా చెప్పారు, "ఇకముందు బడ్జెట్‌లో తరుగుదలలు చేపడితే దాని ఆశిస్తున్నాను బడ్జెట్ లో ఆదాయపద్దులలో పేటాయించిన పనుల మొత్తాలను తుంగలో తొక్కడంలో ఆలస్యం జరుగకుండా రూపొందించినట్లయితే ఆర్థికశాఖకు కొరాము. పని త్వరగా జరగడానికి వీలుగా పనిచేయాలయంలో కార్యనిర్వహణ విధానాన్ని సూక్ష్మీకరించే యేర్పాట్లు త్వరలో జరుగుతాయి. ఈ సమస్యను కార్మికుల సంఘం ఒకటి ఇదివరకే పరిశీలించి సమర్పించిన నివేదికలు పరిశీలనలో ఉన్నవి."

"అభివృద్ధి పనులు ముఖ్యంగా నీటి పారుదల కొరకు పనులమధ్య సమన్వయం రూపొందించే ఏర్పాట్లుకూడా జరుగుతున్నవి. వివిధ ప్రాజెక్టులపట్ల కలిగే ప్రయోజనాలను పరిశీలించి పనులన్నీ సక్రమంగా ఈ సంవత్సరంలో కొనసాగుతున్నాయో లేదో పర్యవేక్షించడానికి ఒక కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ సభ్యులలో ఒకరిని కోరాము."

ఇతరరాష్ట్రాలలో పన్నుల పద్ధతి పరిశీలించాలి

ఆంధ్రలో మద్యనిషేధ విధానాన్ని రద్దుచెయ్యాలనే మాదనతో ఆర్థిక మంత్రి శ్రీ గోపాలరెడ్డి పరిశీలించవలసిన మద్యనిషేధ విధానాన్ని అమలు జరపడంలో ఒకవేళ పొరపాట్లు అనేవి మైనా ఉంటూంటే వాటిని పరిష్కరించడం అవసరమన్నారు. అంతేకాని మద్యనిషేధ విధానాన్ని రద్దుచేస్తే అపలుపసమస్య పరిష్కారం కాకపోగా పన్నుల భారమైన తగ్గుతాయన్నారు. ఇంకా ఇట్లా వివరించారు: "రాష్ట్రం మొత్తంబడ్జెట్ రు 64 కోట్లు. ఇందులో తెలంగాణా ప్రాంతంనుంచి వచ్చే ఆబ్కారీ ఆదాయం రు 6 కోట్లు, కేంద్రప్రభుత్వం ఇచ్చే రు 4 కోట్లు ఉన్నవి. ఆంధ్రప్రదేశ్ కంటే చిన్నదైన మద్రాసు రాష్ట్రబడ్జెట్ రు64 కోటు కొంటాయి, ఉత్తర ప్రదేశ్, పంజాబ్ వంటి రాష్ట్రాలలో అమలులోఉన్న పన్నుల పద్ధతులను పరిశీలించి వచ్చేందుకు ప్రతిపక్ష సభ్యులతో పాటు ఎనిమిదిమంది సభ్యుల సంఘాన్ని పంపిస్తే బాగుంటుందని అనుకొంటున్నాను ఇట్లా పర్యటించి వచ్చే ప్రభుత్వ పన్నులవిధానం సభ్యులందరికీ బాగా అర్థమయ్యే అవకాశం ఉంటుంది. అంతేకాక రాష్ట్ర ఆదాయాభివృద్ధికి వినియోగపడే మార్గాలను కూడా కూచించే అవకాశం కూడా ఉంటుంది."

ఈ బిల్లులపై చర్చ సందర్భంలో, కేంద్రప్రభుత్వ ఆర్థిక వ్యవహారాలశాఖ ఉపమంత్రిగా నియమితులైనందుకు శ్రీ గోపాలరెడ్డిని సభ్యులు ప్రశంసించారు. రాష్ట్రంలో అభివృద్ధి ప్రణాళికలను బాగా అమలు జరపడానికి వీలుగా కేంద్రంనుంచి ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటికంటే ఎక్కువ ఆర్థికసహాయం లభించే విషయంలో శ్రీ గోపాలరెడ్డి సహాయపడాలని కోరారు.

కమ్యూనిస్టు శాసనసభ్యునిపై అగౌరవం సంగతి

కమ్యూనిస్టు శాసనసభ్యుడు శ్రీ కొరాయంద్రారెడ్డిపై అగౌరవం చేసిన వారిపై చేపట్టవలసిన చర్యలేమీ తీసుకోలేదని ప్రశ్నించగా, ఈ విషయమై సభ్యులకు సమాధానం ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డి చెప్పారు

బుగారం ఉపన్యాస సందర్భంలో ప్రచారానికి బయల్దేరుతూ శ్రీ కొరాయంద్రారెడ్డి వచ్చినగా 1958 మార్చి మొదటివేదిన ఆయనపై దౌర్జన్యం జరిగిందట.

దొంగరవం చేశారనే అనుమానంపై, కరీంనగరం జిల్లా ఇందుర్తి గ్రామస్థుడు పోదయ్యను పోలీసు సేవకులు తీసుకు పోయాడిగా వారిలోనూ పోదయ్య ఆత్మహత్య చేసుకున్నాడని మరొక స్వల్పవ్యవధి ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానం చెప్పారు. మేజస్ట్రేట్ విచారణకూడా జరిగిందన్నారు. పోదయ్య వారిలో కూడా గా చే, ఆతనిని రక్షించేందుకని ఒక పోలీసుకూడా వారిలోకి కూడాడుకొని ప్రయోజనం లేకపోయిందన్నారు.

చర్మకార పరిశ్రమకు ధన సహాయం

రాష్ట్రంలో చర్మకార పరిశ్రమఅభివృద్ధికి 1957-58 లో కేంద్రప్రభుత్వం ధూమి సంస్కరణల వ్యవహారంలో ప్రభుత్వం తొందరపడిరాదని శ్రీ దీపి కొండయ్య చౌదరి అన్నారు.

చర్చకు సమాధానంలో సభ్యులకు శ్రీ గోపాలరెడ్డి కృతజ్ఞత చెప్పారు వారి ప్రశంసలకు తగినవాడినని నిరూపించేటు వ్యవహరించడానికి యత్నిస్తానన్నారు.

సభ వాయిదా పడేముందు శ్రీ గోపాలరెడ్డి సభాపతి శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుకూడా సుఖకాంక్షలు తెలియజేశారు

మొక్కలకు వచ్చే తెగుళ్ల నివారణ

సంచార శకటంద్వారా మందుల సప్లయి

హైదరాబాదు, మార్చి 31 మొక్కలకు వచ్చే తెగుళ్ళ నివారణకు కావలసిన మందులూ, పరికరాలూ, వాటి వినియోగించడం తెలిపిన సాంకేతిక నిపుణుల సంచార దళాన్ని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయశాఖ ఏర్పాటు చేసింది. ఈ మందులూ, పరికరాలూ ఒక మోటారు వాన్‌లో ఉంటాయి. ఆవాన్‌కు లాంఛనంగా వ్యవసాయశాఖమంత్రి శ్రీ కిమ్మా రెడ్డి ఇవాళ్ళ ప్రారంభోత్సవంచేశారు

అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరిగే ప్రాంతాలకు ఈవాన్ వెళ్ళి అక్కడి మొక్కలకు వచ్చే చీడల నివారణకు మందులను సప్లయి చేస్తుంది మొక్కల సంరక్షణకు చేయవలసిన యేర్పాట్లను వ్యవసాయదారులకు చెప్పుతారు ఆయాప్రదేశాల పరిస్థితులలో అన్ని ప్రాంతాలకూ తిరుగుతూ సప్లయి చేస్తుంది

మద్దిపాడులో పొగాకు గిడ్డంగులు దగ్ధం

ఒంగోలు, మార్చి 30. మద్దిపాడులో మొన్న రాత్రి పొగాకు గిడ్డంగులు కాలి పోయినవి. నష్టం రు 80 వేలు అని తెలిసింది.

స్థానిక అభివృద్ధిపనులకు అదనంగా డబ్బు మంజూరు

1957-58 లో కేంద్రంచేరు 1512 వేలు

హైదరాబాదు, మార్చి 31 స్థానిక అభివృద్ధిపనుల పద్దుకు 1957-58 లో ఆంధ్రప్రదేశ్‌కు అదనంగా రు. 1512 వేలు కేంద్రప్రభుత్వం మంజూరు చేసిన మాట నిజమేనని శ్రీయుతులు పాలాటి వెంకటసుబ్బయ్య, వల్లంకి విశ్వేశ్వరరావుగారల ప్రశ్నలకు సమాధానంగా శాసనసభలో ప్రణాళికలూ, అభివృద్ధి శాఖమంత్రి శ్రీ బల్లారి బసవరాజు ఇవాళ్ చెప్పారు. ఒక్కొక్కదానికి రు 756 వేల చొప్పున రెండు వాయిదాలలో ఈ అదనపు సహాయం ఇచ్చారు.

ఇలా అదనపు సహాయంగా వచ్చిన ఈ మొత్తములో మొదటి వాయిదా రు 756 వేలనూ ఆయా కేంద్రాలలో జరిగిన పని ప్రాతిపదికమీదనూ, ఈ యేడు జరుగుతున్న పనులలో అసంపూర్తిగా ఉన్న పనుల త్వరగా పూర్తి కావాలనే దృష్టితో రెండవ వాయిదా రు 756 వేలనూ పంపిణీ చేశామని కూడ మంత్రి చెప్పారు.

ఈ ప్రశ్నకు సమాధానం సందర్భంలో సభకు మంత్రి అందజేసిన వివరాలను బట్టి ఇలా అదనంగా వచ్చిన సహాయంలో మొదటి వాయిదా సొమ్ము నుంచి శ్రీకాకుళం, విశాఖపట్టణం, నిజామాబాదు, కరీంనగరం, నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు డబ్బే మీ లభించలేదని తెలిసింది. ఈ సొమ్ములో బాగా లభించిన జిల్లాలలో కర్నూలు చిత్తూరు జిల్లాకు అత్యధికం అంటే రు 1 లక్ష లభించింది. పశ్చిమ గోదావరి జిల్లాకు రు 90 వేలు లభించినవి.

అదనపు సహాయంగా వచ్చిన రెండవ వాయిదా సొమ్ములో అయిదుజిల్లాలకు మాత్రమే బాగా లభించినది పశ్చిమ గోదావరి జిల్లాకు రు 2 లక్షలు, కడప జిల్లాకు రు 1 లక్ష 52 వేలు, చిత్తూరుకు రు 250 వేలు, గుంటూరు జిల్లాకు రు 54 వేలు, తూర్పు గోదావరి జిల్లాకు రు 1 లక్ష లభించినవి

ఈ పద్దుకు కేటాయించిన డబ్బును వచ్చిన వలసిన గడువులోపు వుపయోగించడమే ప్రాధ్యమం కాదని శ్రీ లక్ష్మణదాసు ప్రశ్నకు మంత్రి సమాధానం చెప్పారు. అని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సహాయాలు. కనుక వాటిని ఖర్చుచేసే గడువులోపు పొడిగించే అధికారం రాష్ట్రప్రభుత్వానికి లేదని వివరించారు. వచ్చే ఆర్థికసంవత్సరంలో కూడా ఈ సహాయాలు లభించేటు రాష్ట్రప్రభుత్వం కృషిచేస్తుందన్నారు

నారాయణపురం ఆనకట్ట

శ్రీకాకుళం జిల్లాలో నారాయణపురం ఆనకట్ట ఎడమ కాలువను గజలకడ్డి గ్రామంనుంచి ఆనకట్ట ప్రాంతానికి విస్తరించే తవ్వకం పని వాయిదా పడిందని శ్రీ టి. పాపారావు ప్రశ్నకు నీటి పారుదల కొరకాలశాఖ మంత్రి శ్రీ కె. వి. వరకేంగరావు సమాధానం చెప్పారు ఆ ఆయకట్టులో కాలాభావం కలిగి కడదికాకా తవ్విన అయిదున్నర భరాంగుల కాలవ నీళ్ళతో పారుతుంది కనుక మొత్తం ఎడమ కాలవ తవ్వవలసిన అవసరం లేదన్నారు.

అర్మూగం మరణం విచారణ

ఎ. జి. ఆఫీసు గుమాస్తా సాక్ష్యం

మదరాసు, మార్చి 31: కోడంబాకం పోలీసుస్టేషన్‌లో అర్మూగం మరణం గూర్చి జరుగుతున్న విచారణలో ఇవ్వాళ అయిదవ రాజధాని మాజిస్ట్రేటు ఒకరిని విచారించారు.

కోడంబాకంలో వుండే అకౌంటెంటు జనరల్ ఆఫీసుగుమాస్తా ఇరవై నోయిందరాజులు (52) పొట్టాం ఇక్కడ ఫిబ్రవరి 20 తేదీన రాత్రి 10-45 లకు తన ఇంటిమీద కాళ్ళు పడుతున్నాయని చెప్పటానికి పోలీసుస్టేషన్‌కు వెళ్ళగా అప్పుడు సబ్ ఇన్‌స్పెక్టరు రాజంగం 'డాక్టరును పిలవండి' అని కేకలు వేయటం విన్నట్లు చెప్పాడు.

"పొగాకుగదికి దగ్గర ఒక యువకుడు పడివుండటం చూచాను. రాజంగం కూడ విసుబడకుండు ఎవరో తేలమీద పడిన శబ్దం వినిపించింది. పేషన్‌లోకి వెళ్లేప్పటికి రాజంగం, అర్మూగంచేతికి కాళ్ళంచేతులకు అందిస్తున్నాడు. మృతుని నోరు కాళ్ళకు కట్లు వున్నాయి. మృతుని వంటిమీద వున్న బట్టలమీద నెత్తురు మరకలు ఏమీ లేవు. అప్పుడు రాజంగం ఒకపాకీని పిలిచాడు. అర్మూగం పోటెంట మరుగుపడ్డాడు. పేషన్‌నుండి వెళ్ళేలో నే దని పోయాడు.

ఒక పోలీసుకాన్స్టేబుల్ మాజిస్ట్రేటుకన్నుంటున్నారని చెప్పినందున మర్నాడు ఉదయం పేషన్‌కు వెళ్లాను. ఒక బాణాలలోపై పంతకంచెక్ యింటికి వెళ్ళాను కోడంబాకంలో 6 గ్రాండులు స్థలం కొనుక్కొని 1949 నుండి అక్కడ వుంటున్నానని పాత్కుంలో చెప్పాను. పక్క ఇన్‌స్పెక్టరు రాజంగంకూడా పొరుగున నే వుంటున్నాడు. ఫిబ్రవరి 21 ఉదయం పేడాలలు, చెలమ్మాళ్ లను పేషన్‌లో చూశాను. పేడాలలు, చెల్లమ్మాళ్ లకు రు 700 ఇచ్చారన్న సమయంలో "పేషు లేదు" అని చెప్పాడు

పాత్కుంలో అకౌంటెంటు జనరల్ మాజిస్ట్రేటు దాదాపు విచారణ పూర్తి అయిందనీ సబ్ ఇన్‌స్పెక్టరు పటరాజన్, పోలీసు కేషన్‌లను మాత్రం విచారించవలసి వుందనీ చెప్పాడు పటరాజన్ అస్వస్థతగా వున్నాడు, కేసన్ చెలవులో వున్నట్లు తెలిసిందని చెప్పి విచారణను వాయిదా వేశారు.

ఆకాశవాణి

గురువారం, ఏప్రిల్ 3
హైదరాబాద్
(405.4 మీటర్లు)

ఉ॥ 6 50 సుప్రభాత్ 7 కి వా. 7-15 వ కేశ్ హాపన్ హాపెల్ : బాదష్వరం 7-45 కి వా. 8 అంగ వా. 8-15 హిం. వా 8.30 హిందూస్థానీ సంగీతపాఠం 8 45 లలితగ్రామసంగీతం మ॥ 12 58 క్యాస్టరీ 12-50 మ వా 1 మహిళా మండలి (మద్రాసునుంచి రిలే) 1-30 శాస్త్రీయ సంగీతం, 1-50 తె. వా 3 సుగమ సంగీత్.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6 05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామసీమ 7 కి. వా. 7-15 గ్రామసీమ 7-30 ప్రసంగం 7 45 రాగం తానం పల్లవి (మద్రాసునుంచి రిలే) 8-30 ఆకాశవాణి వారా సమీక్ష (ఆంగ్లం) 8-40 చిరామసంగీతం 1 45 శ్రోతల ఉత్తరాలకు జవాబు, 8.40 చిరామ కార్యక్రమం 9 అంగ్ల వా 9-15 ఉ. వా 9-30 అఖిల భారత రూపక కార్యక్రమం 10-30 ప్రసార సమాప్తి

విజయవాడ
(357 1 మీటర్లు)

ఉ॥ 6-30 సుభోదయం 6-35 ప్రసార తరంగిణి 6-40 భక్తిరంజని 7 కి వా 7-15 వి. అంగయ్య 7-45 సంగీత శిక్షణ 8 అం. వా 8-15 హిం. వా

మ॥ 1 మహిళామండలి (మద్రాసునుంచి రిలే) 1 80 శాస్త్రీయ సంగీత్ 1.40 హిం. వా. 1-50 తె. వా.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామస్థుల కార్యక్రమం 7 కి వా 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ప్రసంగం (హైదరాబాదునుంచి రిలే) 7-45 రాగం తానం, పల్లవి (మద్రాసునుంచి రిలే) 8-30 ఆకాశవాణి వారా సమీక్ష (ఆంగ్లం) 8.40 సినీ గీతాలు 8-55 చిరామ వాద్యసంగీతం 9 అం. వా 9-15 రాగ రంగ : వివిధ భారతి కార్యక్రమం 9-30 అఖిలభారత రూపక కార్యక్రమం 10-30 వా తా వరణ సూచన ప్రసార సమాప్తి.

కడప (ఎ)
(819.1, మీటర్లు)

ఉ॥ 6 50 వ్యాగతం 6-55 కార్యక్రమ వివరణ (తెలుగు) 7 తుదిప్పాడలగల (తిరుచ్చినుంచి రిలే) 7-10 చిరామసంగీతం 7-15 తి. వా. 7 30 వ దుర్గిణి

మ॥ 1 మహిళామండలి 1-30 సినిమా పాటలు 1 40 హిం వా. 1 50 సినిమా పాటలు 2 కి వా.

సా॥ 5-30 వి కృష్ణస్వామి వాద్యస్వరం 5-5 ప్రాంతీయ వార్తలు (తెలుగు) 6 15 వ. దుర్గిణి 6.45 వి. పార్థసారథి 7-15 కి వా. 7-30 తెలుగు ప్రసంగం 7-40 వి వరి 8-30 ఆకాశవాణి రికార్డులు 9 శ్రోతలు కోరిన పాటలు 9-30 అఖిల భారత రూపక కార్యక్రమం 10-30 ప్రసారసమాప్తి

మద్రాసు (బి)
(311.8, 41.82 మీటర్లు)

ఉ॥ 6-50 ఎవరో 7 కి వా. 7-15 వాద్య సంగీతం, 7-30 ఎవరో 8 అం. వా.

(311 8, 81 28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం, 12-30 ప్రసార సమాప్తి 1 సినిమాపాట 1-30 అం. వా. 1-40 సినిమాపాట 1-50 తె. వా.

(311.8, 49 80 మీటర్లు)

సా॥ 5 80 హార్మోనియం సంగీతం 5 50 స్థానిక ప్రకటనలు 6 అం వా 6-15 గ్రామస్థుల కార్యక్రమం, 7 కి వా. 7-15 గ్రామస్థుల కార్యక్రమం 7-30 ఆకాశవాణి వాద్యగోష్ఠి 7-45 రాగం, తానం, పల్లవి ఎస్ నరసింహులు 8-30 ఆకాశవాణి వారా సమీక్ష (ఆంగ్లం) 8.45 కర్ణ (ప్రాంతీయ జానపదగీతాలు, 8.55 చిరామ సంగీతం 9 అం. వా. 9-15 ఆంగ్లప్రసంగం, 9.25 చిరామ సంగీతం 9-30 అఖిల భారత రూపక కార్యక్రమం (తెలుగు) 10 80 వా తా వరణ సూచన ప్రసార సమాప్తి.

పేరుపెనగలపల్లి
(581 మీటర్ల పొడవు 1-5)

కొత్తిపంట "పెద్దది" రు. 146

పేరుపెనగలూరు
(500 మీటర్ల పొడవు 51 5)

మద్రాసు గిడంగిపేట చిల్లరగా

ఎస్ పెల్లర్ 8% యూనిక్ ఎ. రెడ్డి రూ 302-50

(పొడవు 1 5 రూ 25 ఎక్ సైజు పన్ను అమ్మకాల పన్నుతో సహా)

కొబ్బరినూనె
(87½ మీటర్ల డబ్బా)

క్వీన్ యం. యస్ రూ 88 50
రాజా రూ 87-75
ఆరోన్ రూ 87-50
(అమ్మకంపన్ను అదనం)

ఆముదం
500 కా॥

తిరుపూరు 810-00
సేలం లోటస్ బ్రాండ్ (87½) కా 27-00

చక్కెర
(3 కాం)

పొన్నూరుకోట రూ 107-50
పైజాం 107 44

న్యూయార్క్ దూది

మే వాయిదా ధరలు

న్యూయార్క్, మార్చి 31:
న్యూయార్క్ కాటన్ మార్కెట్ ధరలు శీఘ్రంగా ఉన్నవి.

మే టి ప్రారంభం ధర 36 14
ముగింపు ధర 35. 9

క్రీడారంగం

శ్రీ రామవర్మ ఫుట్ బాల్ టోర్నమెంట్

సికింద్రాబాదు మద్రాసు జట్లమధ్య డ్రా

ఎర్నాకులం మార్చి 31: శ్రీరామవర్మ మెమోరియల్ ఫుట్‌బాల్ టోర్నమెంట్ పోటీలో నేడు సికిందరాబాదు బిహెచ్ఎల్ జట్టు మద్రాసు వింగో స్పోర్ట్స్‌క్లబ్‌కు మధ్య జరిగిన ఆటలోడు డ్రా అయింది ఉభయ పక్షాలూ చెరోగోలూ చేశాయి. సికిందరాబాదు జట్టులో సెంటర్ ఫార్వర్డ్‌గా ఆడిన కన్నన్ మద్రాసు జట్టులో ఇన్‌సైడ్-రైట్ విలియమ్స్ ఒక్కొక్క గోలుచేశారు.

రేపు మద్రాసు ఇంటిగ్రల్ కోచ్ ఫ్యాక్టరీ కన్నూర్ లక్కిపార్కు పోటీ జరుగుతుంది.

జాతీయహాకీలో హైదరాబాదు ఓటమి

బొంబాయి, మార్చి 31 జాతీయ హాకీ పోటీలో పాటియాలాజట్టు 4 8 గోలులతో హైదరాబాదు జట్టును ఓడించింది నిర్ణీతకాలంలో ఉభయులు చెరోగోలూ గోలులూ చేయడంవల్ల, మరికొంత కాలం ఇచ్చి ఆడించారు ఈ వ్యవధిలో పాటియాలాజట్టు ఒక గోలు సాధించింది. హైదరాబాదుజట్టు గోలుకొట్టాలని ఎంతో ప్రయత్నించింది కాని ఫలితం లేకపోయింది. ఈపోటీ పడ్ టెట్ లో జరిగింది.

ఈహాకీ పోటీలో భోపాల్ 8-2 గోలులతో బరోడాజట్టును ఓడించింది.

ఐదవటెస్ట్ పోటీలో పాకిస్తాన్ విజయం

స్పెయిన్ రేవు, మార్చి 31: క్రికెట్ ఐదవటెస్ట్ పోటీలో వెస్ట్ ఇండీస్‌ను ఒక ఇన్నింగ్స్ తేడాతో పాకిస్తాన్ ఓడించింది ఇది ఆరవ టెస్ట్‌కూడా.

మొత్తం ఐదు ఆటలలోను వెస్ట్ ఇండీస్ మూడు ఆటలలోను, పాకిస్తాన్ ఒక ఆటలోను గెలిచారు ఒక ఆట డ్రా అయింది.

ఇంగ్లీష్ ఛానల్ ఈతరికార్డు

25 ఏళ్ల అనంతరం గుర్తింపు

లండన్, మార్చి 31: 1933 ఆగస్టు నెలలో మిస్ ఎథెల్ కారీ ఇప్పుడు ఈమె పేరు శ్రీమతి ఎథెల్ ఎండర్సన్ పెళ్లాడిన ఇంగ్లీషు ఛానల్ ఈతరికార్డును ఛానల్ స్విమింగ్ అసోసియేషన్ నేడు గుర్తించింది. అప్పుడా మెరుపుకన్న 22 పంతొమ్మిదేళ్లు. ఈమె ఫ్రాన్సు నుండి ఇంగ్లండుకు ఈదుకుంటూ 15 గంటల 41 నిమిషాలలో చేరింది. నేడు జరిగిన ఈ సంఘ సమావేశంలో ఆమె అపరిమిత ప్రాధాన్యాన్ని మాన్యత తన రికార్డును ఖరారు చేసింది

రాజోలులో బ్యాడ్మింటన్ టోర్నమెంట్సు ఫలితాలు

రాజోలు, మార్చి 29: ఇక్కడ జరుగుతున్న "చెరుకూరి సూర్యనారాయణరావు జ్ఞాపకార్థ బ్యాడ్మింటన్ టోర్నమెంట్సు వివరాలు

ఫైనల్స్‌కల్చరల్ క్లబ్బు (మొగల్తూరు)ను స్పోర్ట్సు యూనియన్ (నరసాపురం) జయించింది. శ్రీ రామాలు పైన్స్ (రాజోలు) మరు కృపా అండ్ పార్థసారథి (నరసాపురం) జయించింది కృపా అండ్ పార్థసారథి పై శ్రీరాములు పైన్స్ మ్యూ, స్పుట్నిక్ పైన్స్ (రాజోలు) పై నరసాపురం స్పోర్టింగ్ యూనియన్, కృష్ణా అండ్ పార్థసారథి పై కృష్ణా పైన్స్ (రాజమండ్రి) జాలీ బ్యాడ్మింటన్ క్లబ్బు (పాలకొల్లు) పై చిన్నా మెమోరియల్ (మచిలీపట్నము) విజయం సాధించాయి

డబుల్సు సర్వోదయక్లబ్ (గోపాలపురం) మ, స్పోర్టింగ్ యూనియన్ (నరసాపురం) జయించి రి శ్రీకృష్ణ యువక్లబ్ (మద్దూరు)ను, నారాయణస్వామి మెమోరియల్ (పెడ్డిపట్ల) జయించింది జాలీబ్యాడ్మింటన్ క్లబ్ వారు, ఆర్. వి సూర్యనారాయణ అండ్ పార్థసారథి (రాజోలు) వారిని ఓడించారు కల్చరల్ క్లబ్ వారిని కృష్ణ అండ్ పార్థసారథి వారు జయించారు. కృష్ణ అండ్ పార్థసారథి వారిని రాజమండ్రివారు ఓడించారు చిన్నా మెమోరియల్ (మచిలీపట్నం) వారిని, లీలాప్రసాద్ మెమోరియల్ వారు జయించారు

* * *

బాపట్లలో బాలబాలికల ఆటల పోటీలు

బాపట్ల, మార్చి 29 పట్టణ ఉపాధ్యాయ సంఘం అధ్యర్యాన ప్రాథమిక పాఠశాలల బాలబాలికలు 1200 మంది నిన్న జరిగిన ఆటల పోటీలలో పాల్గొన్నారు జనాబ్ షేక్ మాలా అధ్యక్షతతో సహించారు శ్రీ వి వెంకయ్య విశేషకు దదివారు శ్రీ టి వెంకట్రామరెడ్డి ప్రసంగించారు. పోటీలను జయప్రదం చేసినందుకు తోడ్పడినవారిని అధ్యక్షులు అభినందించారు శ్రీ జె. రామమోహనబాబు పోటీలకు సహాయపడ్డారు. కృత్రిమ, వినోద ప్రదర్శనలు కూడా జరిగినవి. అధ్యాపకులు బహుమతులు పంచారు.

విద్యానగరంలో సీతాకళ్యాణం

హైదరాబాదు, మార్చి 31 శ్రీరామనవమి సందర్భంలో విద్యానగరంలో శ్రీయుతులు లక్ష్మీరంజనం, ఇపత్య నారాయణ, ఆర్ ఆర్ కె మూర్తి మొదలైనవారి సమక్షంలో